జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వాటైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | సంపుటి : 1 | సంచిక : 50 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నివసిస్తున్న చోటే ఇళ్లు




- నిరుపేదల కోసం ఇందిరమ్మ పథకం కింద భారీ భవన సముదాయాలు
- ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలని సర్కారు నిర్ణయం
- బస్తీ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లక పోవడమే కారణం
- 'క్యూర్'ప్రాంతంపై మంత్రుల సమీక్ష

హైదరాబాద్

బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సదీ?వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బస్తీ వాసులు వెళ్లేందుకు ఆసక్తి చూపక నిరుపయోగంగా ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని..లబ్ధిదారులు జీవనోపాధి పొందుతూ ఉంటున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భారీ భవన సముదాయాలు నిర్మించి కేటాయించాలని సర్కారు - మిగతా2లో




లైఫ్ సైన్సెస్‌లో

# సహకారం

- గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ , మంత్రి శ్రీధర్ బాబు
- గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్‌లతో సీఎం రేవంత్
- ఫ్యూచర్ సిటీలో జీసీసీల కోసం ప్రత్యేక జోన్ ఏర్పాటునకు ప్రతిపాదన

హైదరాబాద్

హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలనుకునే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు తమ జీసీసీ (గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీలో జీసీసీల కోసం ఒక - మిగతా2లో

# హంగ్‌లో అదృష్ట హస్తం

- ఎన్నికలు జరిగిన 8లో ఏడు కాంగ్రెస్ పరం
- భారాస ఖాతాలోకి ఇంద్రేశం
- క్యాతనపల్లి, ఖానాపూర్, ఇబ్రహీంపట్నం ఎన్నికలు మళ్లీ వాయిదా



హైదరాబాద్

ఛైర్‌పర్సన్ ఎన్నికలు వాయిదా పడిన 11 మున్సిపాలిటీల్లో మంగళవారం 8 చోట్ల ఆ ప్రక్రియను పూర్తిచేశారు. వీటిలో ఏడు మున్సిపాలిటీలు... జనగామ, తొర్రూరు, కాగజ్‌నగర్, సుల్తానాబాద్, జహీరాబాద్, డోర్నకల్, ఇల్లెందు ఛైర్‌పర్సన్ పదవులు కాంగ్రెస్‌కే దక్కాయి. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవిని భారాస గెలుచుకుంది. ఖానాపూర్‌లో కోరం - మిగతా2లో



# సిద్ధార్థ్‌రెడ్డికి జైలు

- నటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు
- 4 వారాల్లో లొంగిపోవాల్సిందే.. సిద్ధార్థ్ రెడ్డి అప్పీల్ కొట్టివేత
- గొంతు నులిమి చంపలేదని, అత్యాచారం జరగలేదని స్పష్టీకరణ
- కానీ.. 'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'లో బతికిన వాడిదే బాధ్యతని వెల్లడి
- పోస్టుమార్టం చేసిన డా. మునిస్వామి తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

5



# బయో వరల్డ్‌గా తెలంగాణ

వేగంగా ఎదుగుతోంది.. భాగస్వాములవ్వండి

మా ప్రజా ప్రభుత్వం మీకు బాసటగా ఉంటుంది

ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం

'బయో ఆసియా 2026' సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

'బయో ఆసియా తన పేరును దాటి.. బయో వరల్డ్‌గా మారుతోంది. ఈ సభను చూస్తుంటే.. బయో వరల్డ్‌గా తెలంగాణ ఎదుగుతుందనే విషయాన్ని నేను గర్వంగా చెప్పగలను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడికి వచ్చారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారు. సైన్స్, ఏఐ, బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులు కలిస్తే.. అసాధారణమైన ఫలితాలు వస్తాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. టెక్ బయో అన్‌లీష్: ఏఐ ఆటోమేషన్-బయాలజీ రివల్యూషన్ థీమ్‌తో మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 'బయో ఆసియా 2026'.. 23వ అంతర్జాతీయ సదస్సును మంగళవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. "తెలంగాణ రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది. మనమంతా కలిసి పనిచేస్తే.. ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుంచి హైదరాబాద్ ప్రపంచ జీవ విజ్ఞాన రాజధానిగా వృద్ధి చెందుతుంది. తెలంగాణ అంటే వ్యాపారం. వ్యాపార విస్తరణల కోసం.. అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ సిద్ధంగా ఉంది. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములవ్వండి హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఆసియా సదస్సు.. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరంలా అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందనే నమ్మకం నాకు బలంగా ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు.. హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అనే గుర్తింపు ఉండేది. ఈరోజు హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. దూరదృష్టి గల నాయకత్వం, - మిగతా2లో

# ఒకే ఫైలు.. ఒకే సంతకం.. వేర్వేరు న్యాయమా?

- అందరూ నిర్దోషులు.. నేనే నిందితురాలినా?
- మంత్రులు, మాజీలు బయటపడ్డారు.. నాపైనే విచారణ ఎందుకు?
- కేంద్రం చెప్పిందే చేశా.. నిబంధనలు మీరలేదు
- సుప్రీంకోర్టుకు నివేదించిన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి
- శ్రీలక్ష్మి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు

# హవాయిలో బద్దలైన అగ్నిపర్వతం



3

- 1,300 అడుగులకు పైగా ఎగసిపడ్డ లావా
- ఆకట్టుకుంటున్న కళ్లు చెదిరే రాత్రి దృశ్యాలు

# ద్వైపాక్షిక బంధం... గ్లోబల్ స్థాయికి!

- భారత్, ఫ్రాన్స్ నిర్ణయం
- మాక్రాన్--మోదీ కీలక చర్చలు
- 21 ఒప్పందాలపై సంతకాలు
- ప్రపంచం ప్రస్తుతం అత్యంత అస్థిర దశ గుండా సాగుతోంది
- పరిస్థితుల్లో స్థిరత్వ స్థాపనలో భారత్, ఫ్రాన్స్ భాగస్వామ్యం కీలకపాత్ర

3



# బయో వరల్డ్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు.. ఈ బలాల ఆధారంగా హైదరాబాద్.. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు(జీసీసీలకు), పరిశోధన, డిజైన్లలో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగింది. ఈ రెండు సంవత్సరాల్లోనే జీవ విజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. కొద్ది వారాల కిందట దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం. జీనోమ్ వ్యాలీని విస్తరించాం. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేశాం. అనేక కొత్త జీసీసీలను ఆహ్వానించాం. ఇది సాధారణ అభివృద్ధి కాదు. ఇది దృఢమైన, చిత్తశుద్ధితో కూడిన దూరదృష్టి ఫలితం. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయో ఆసియా 2026 సదస్సు. ఇటీవల మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. అప్పటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యం. పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలు.. ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు.
తెలంగాణ అది అందిస్తుంది. అంతర్జాతీయ పెట్టుబడులకు.. హైదరాబాద్ మీకు సరైన సమాధానం. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు. ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నాం. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారింది. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదాం. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి. మీ జీసీసీలను స్థాపించండి. ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండి. మాలిక్యూల్స్, ఔషధాలను డిజైన్ చేయండి. క్లినికల్ ఎనలిటిక్స్‌ను నిర్వహించండి. ఏఐ ప్లాట్‌ఫామ్స్‌ను అభివృద్ధి చేయండి. డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండి. మా ప్రజా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన



యువత.. మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. నోవార్టిస్ భారత్‌లో తమ జీసీసీ కార్యకలాపాలను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేదికపై ప్రత్యేక లోగోను సీఎం ఆవిష్కరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన దేశ, విదేశీ కంపెనీలకు చెందిన సుమారు 100కి పైగా స్టాళ్ల ఎగ్జిబిషన్‌ను సీఎం ప్రారంభించారు. స్టాళ్ల వద్దకు వెళ్లి విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

**బ్రూస్ లెవిన్‌కు జీనోమ్ వ్యాలీ పురస్కారం అందజేత**

ఈ సదస్సుకు సుమారు 50 దేశాలకు చెందిన నాలుగు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. క్యాన్సర్ చికిత్సలో విశేషంగా కృషిచేసిన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బ్రూస్ ఎల్ లెవిన్‌కు ప్రతిష్ఠాత్మక జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, టీసీఎస్ ప్రెసిడెంట్(టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, సేవలు) వి.రాజన్న, సాయిలైఫ్ సైన్సెస్ ఎండీ అండ్ సీఈవో కృష్ణ కనుమూరి, అమ్జెన్ గ్లోబల్ బిజినెస్ సొల్యూషన్స్ ఎస్‌వీపీ అండ్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ ఛటోపాధ్యాయ, ఎలీ లిల్లీ ప్రెసిడెంట్ విన్‌సెలో టక్కర్, ఎంఎస్‌డీ చీఫ్ ఏఐ ఆఫీసర్ అంటోన్ గ్రూమ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి, సనోఫీ హెడ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మడెలియెన్ రోచ్, లారస్ ల్యాబ్స్ సీఈవో, వ్యవస్థాపకుడు డాక్టర్ సత్యనారాయణ చావ, నోవార్టిస్ ప్రతినిధి గన్‌పత్ అంచాలియా, బయో ఆసియా బోర్డు మాజీ ఛైర్మన్ అజిత్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# హంగ్‌లో అదృష్ట హస్తం

-మొదటిపేజీ తరువాయి

లేక, క్యాతనపల్లిలో ఘర్షణలతో, ఇబ్రహీంపట్నంపై హైకోర్టు స్టే కారణంగా ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. కొత్తగా దక్కిన వాటితో కలిపి.. కాంగ్రెస్‌కు వచ్చిన మొత్తం మేయర్, ఛైర్‌పర్సన్ పదవుల సంఖ్య 93కి పెరిగింది. వీటితోపాటు కాంగ్రెస్ కొత్తగూడెంలో సీపీఐతో కలిసి అధికారాన్ని పంచుకుంటున్న విషయం విదితమే.

**కాంగ్రెస్.. కమలం జట్టు కట్టి..**

కాగజ్‌నగర్‌లో ప్రధాన ప్రత్యర్థులుగా పోటీ చేసిన భాజపా, కాంగ్రెస్ అవగాహనకు రావడంతో హస్తం పార్టీకే ఛైర్‌పర్సన్ పదవి దక్కింది. ఈ మున్సిపాలిటీలోని మొత్తం 30 వార్డుల్లో.. భారాస 11, కాంగ్రెస్ 9, భాజపా 5, మజ్లిస్ ఒక వార్డు గెలుచుకోగా.. నలుగురు స్వతంత్రులు ఎన్నికయ్యారు. ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ పదవుల ఎన్నికలో భాజపా అభ్యర్థులు చీలిపోయి.. ఒకరు భారాసకు, ముగ్గురు కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. మరో అభ్యర్థి ఎవరికీ మద్దతివ్వనంటూ గైర్హాజరయ్యారు. నలుగురు స్వతంత్రుల్లో కాంగ్రెస్, భారాసలవైపు చెరో ఇద్దరు చేరిపోయారు. మజ్లిస్ మద్దతివ్వడంతో భారాస బలం 15కి చేరింది. స్థానిక భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విఠల్ ఎక్స్ అఫీషియో ఓట్లు కాంగ్రెస్‌కే వేయడంతో మొత్తం బలం 16కి చేరి ఛైర్‌పర్సన్ పదవి 'చే'జిక్కింది. కానీ కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు స్వతంత్రుల్లో ఒకరు.. వైస్‌ఛైర్‌పర్సన్ ఎన్నిక సమయంలో మద్దతు ఉపసంహరించుకోవడంతో బలాబలాలు 15 వార్డులతో సరిసమానమయ్యాయి. దీంతో అధికారులు లాటరీ తీయగా వైస్‌ఛైర్‌పర్సన్ పదవి భారాసకు దక్కింది. ఛైర్‌పర్సన్ ఎన్నికలో మద్దతిచ్చిన భాజపా సభ్యులకే వైస్‌ఛైర్‌పర్సన్ పదవి ఇస్తామని భారాస, కాంగ్రెస్‌లు ముందే హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భారాస తనకు దక్కిన వైస్‌ఛైర్‌పర్సన్ పదవిని.. భాజపా కౌన్సిలర్ అనితకే అప్పగించింది.

**రెండుచోట్ల సమబలాలు.. ఉత్కంఠ**

జనగామ, తొర్రూరు ఎన్నికల్లో బలాలు సమం కావడంతో చివరిక్షణం వరకూ తీవ్ర ఉత్కంఠ ఏర్పడింది. జనగామ పీఠం కోసం హోరాహోరీగా సాగిన పోరులో కాంగ్రెస్‌ను అదృష్టం వరించింది. ఇక్కడ మొత్తం 30 వార్డుల్లో భారాసకు 13, కాంగ్రెస్‌కు 12, సీపీఎంకు ఒకటి దక్కాయి. నలుగురు స్వతంత్రులు గెలుపొందారు. సీపీఎం కాంగ్రెస్‌కు మద్దతు తెలుపగా నలుగురు స్వతంత్రుల్లో ఇరుపార్టీల వైపు చెరో ఇద్దరు చేరడంతో బలాబలాలు 15కి చేరాయి. భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తమ పార్టీలకు ఎక్స్ అఫీషియో ఓట్లు వేయడంతో మళ్లీ బలాలు సమానమయ్యాయి. దీంతో అధికారులు డ్రా నిర్వహించగా.. కాంగ్రెస్ అభ్యర్థి కడకంచి బాలమణికి ఛైర్‌పర్సన్ పదవి దక్కింది.
తొర్రూరులో ఏ పార్టీకీ ఆధిక్యం రాకపోవడంతో ఉత్కంఠ నడిచింది. ఇక్కడ మొత్తం 16 వార్డులుంటే భారాస 9, కాంగ్రెస్ ఏడు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ తరపున ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఎక్స్ అఫీషియో ఓట్లు వేయడంతో బలబలాలు 9కి చేరి సమానమయ్యాయి. చివరికి ఇరు పార్టీల ఆమోదంతో అధికారులు లాటరీ వేయగా.. ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ పదవులు రెండూ కాంగ్రెస్‌కే దక్కాయి.

**జహీరాబాద్‌లో ఎంపీ ఓటుతో..**

– జహీరాబాద్ మున్సిపాలిటీలోని 37 వార్డుల్లో.. భారాసకు 15, కాంగ్రెస్‌కు 14, భాజపాకు 3, మజ్లిస్‌కు 2 దక్కగా.. ముగ్గురు స్వతంత్రులు నెగ్గారు. భాజపా మద్దతివ్వడం, ఎమ్మెల్యే మాణిక్‌రావు ఎక్స్ అఫీషియో ఓటు వేయడంతో భారాస బలం 19కి చేరింది. కాంగ్రెస్‌కు మజ్లిస్ సభ్యులు, ముగ్గురు స్వతంత్రులు మద్దతివ్వడంతో బలం 19కి చేరి భారాసతో సమానమైంది. ఈ స్థితిలో.. ఎంపీ సురేష్ షెట్కార్ వేసిన ఎక్స్ అఫీషియో ఓటుతో ఛైర్‌పర్సన్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ రెబెల్‌గా పోటీ చేసి గెలిచిన శిరీషారెడ్డికి వైస్‌ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చారు.

**క్యాతనపల్లిలో రభస**

క్యాతనపల్లిలో భారాసతో సీపీఐ జట్టు కట్టి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిలిచింది. ఈ మున్సిపాలిటీలోని మొత్తం 22 వార్డుల్లో భారాసకు 10, కాంగ్రెస్‌కు 7, సీపీఐకి 4 దక్కగా ఒక స్వతంత్ర అభ్యర్థి నెగ్గారు. సీపీఐ మద్దతుతో భారాస బలం 14కి చేరింది.
కాంగ్రెస్‌కు స్వతంత్ర అభ్యర్థి మద్దతు, ఎమ్మెల్యే, ఎంపీ ఎక్స్ అఫీషియో ఓట్లతో బలం 10కి చేరింది. ఎన్నిక కోసం అన్ని పార్టీల వారు హాజరైనా తీవ్రస్థాయిలో రభస జరగడంతో అధికారులు వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**లాటరీలో వరించిన పదవులు**

మంగళవారం నాటి ఎన్నికల్లో.. తొర్రూరు, జనగామ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, భారాసలకు సమానంగా ఓట్లు రావడంతో.. లాటరీ వేయాల్సి వచ్చింది. తొర్రూరులో ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ పదవులు కాంగ్రెస్‌నే వరించాయి. జనగామ లాటరీలో ఛైర్‌పర్సన్ కాంగ్రెస్‌కు, వైస్‌ఛైర్‌పర్సన్ భారాసకు దక్కాయి. కాగజ్‌నగర్ లాటరీలో వైస్ ఛైర్‌పర్సన్ పదవి భారాసకు దక్కినా.. ముందస్తు ఒప్పందం మేరకు.. దాన్ని భాజపా అభ్యర్థికి ఇచ్చారు. బీ స్పష్టమైన మెజార్టీ ఉండడంతో డోర్నకల్, ఇల్లెందు, జహీరాబాద్, సుల్తానాబాద్, కాగజ్‌నగర్ పదవులను కాంగ్రెస్ దక్కించుకుంది. ఆ మూడు చోట్ల సీల్డ్ కవరులో పేర్లు: సుల్తానాబాద్, డోర్నకల్, ఇల్లెందు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు అధిక వార్డులు దక్కి మెజార్టీ వచ్చినా ఛైర్‌పర్సన్ పదవికి ఎక్కువ మంది పోటీపడటంతో సోమవారం జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. మంగళవారం పార్టీ అధిష్ఠానం పంపిన పరిశీలకులు సీల్డ్ కవర్‌లో ఛైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ప్రకటించడంతో మిగిలిన కౌన్సిలర్లు మద్దతిచ్చారు.

**అన్నతో కలిపి ఇరవై మంది..**

ఎంపీ సురేష్ షెట్కార్‌తో పాటు.. సభ్యులను లెక్కిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్

జహీరాబాద్ ఛైర్‌పర్సన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ సభ్యులతోపాటు.. తమకు మద్దతిచ్చిన ఎంఐఎం, స్వతంత్ర సభ్యులను వెంటబెట్టుకుని ఎంపీ సురేష్ షెట్కార్ మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. లోపలికి వెళ్లే ముందు నాయకులు తమ సభ్యులను పదేపదే లెక్క చూసుకున్నారు. ఆ లెక్కింపు కోసమే కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో ఓటున్న ఎంపీ కూడా ఇలా వరుసలో నిలబడటం గమనార్హం.

## 3 నగరాల్లో ఫుడ్ స్ట్రీట్స్...

వరంగల్

తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీడ్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజనిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోందిఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజనిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం లేకుండా.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఫుడ్ స్ట్రీట్స్ ఉంటాయి. దుమ్ము ధూళితో ఇబ్బంది లేకుండా చూడటం కోసం, సులభంగా శుభ్రం చేసేందుకు వీలుగా ఫుడ్ స్ట్రీట్స్ ప్రాంగణం మొత్తం టైల్స్ వేస్తారు. రాత్రి టైంలో ఆకర్షణీయమైన లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే ఫుడ్ స్ట్రీట్స్‌లో స్టాల్స్ కేటాయిస్తారు. ఈూాంఎ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తారు. ఆహార పదార్థాలను ఎలా జాగ్రత్తపర్చాలి, పరిశుభ్రంగా ఎలా ఉండాలనే విషయమై వెండర్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు.

## నివసిస్తున్న చోటే ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి



నిర్ణయించింది.
హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ--క్యూర్)పరిధిలోని మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయటం, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం రాత్రి సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.

**5 నుంచి 10 అంతస్తుల వరకు..**

హైదరాబాద్‌లోని బస్తీల్లో జీవనం కొనసాగిస్తున్న పేదల కోసం గతంలో దూరంగా 42 వేల ఇళ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. చాలాచోట్ల లబ్దిదారుల ముసుగులో ఇతరులు చేరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేదలు జీవనోపాధి పొందుతున్న చోటనే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రులు నిర్ణయించారు. ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల మేర భారీ భవన సముదాయాలు నిర్మించి వారికి కేటాయించాలని నిర్ణయించారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**10 రోజుల్లో నివేదికకు ఆదేశం**

క్యూర్ పరిధిలో ఇలాంటి లబ్ధిదారుల సంఖ్య, వారి ఆవాసానికి ఎన్ని భవనాలు నిర్మించాలి, అందుకు అవసరమయ్యే స్థలం తదితర వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 అంతస్తుల్లో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మించిన ఇళ్లు కూలే స్థితికి చేరినందున, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అంశాన్ని పరిశీలించారు. 3 కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28 వేల మంది లబి?ధదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

**బోగస్ గుర్తింపు..అర్హులకు ఇళ్లు**

అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మార్చి చివరి నాటికి లబి?ధదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబి?ధదారులను గుర్తించి వారే వాటిని పూర్తి చేసుకోవడానికి వీలుగా అంతకుముందు ఖర్చు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధులను మంజూరు చేయాలని నిర్ణయించారు. చాలాచోట్ల ఇళ్లు తీసుకుని అక్కడ నివాసం ఉండని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని ఆదేశించారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. డబుల్ బెడ్ రూం నివాస ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

**విస్తీర్ణం సవరించుకోండి..**

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు, గత ప్రభుత్వం అమలులోకి తెచి?చన గృహలక్ష్మి పథకంలో ఇళ్లు పొందిన వారు, వాటిని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి ఉంటే వాటికి ఇప్పుడు ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే 400 చ.అడుగులు--600 చ.అడుగుల మధ్యలోనే వాటి విస్తీర్ణం ఉండాలనే నిబంధన విధించింది. విస్తీర్ణం తక్కువ ఉంటే నిబంధన మేరకు పెంచుకోవాలని, ఎక్కువ ఉంటే, తగ్గించుకోవాలని పేర్కొంటూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ ఇళ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఉంటే, మిగతా కిస్తీల మొత్తాన్ని విడుదల చేయనున్నట్టు పేర్కొంది. బేస్‌మెంట్ స్థాయిని మించి ఇల్లు నిర్మించి ఉంటే, దానికి బేస్‌మెంట్ కిస్తీ కాకుండా తదుపరి కిస్తీల మొత్తం విడుదల అవుతుందని తెలిపింది. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## లైఫ్ సైన్సెస్‌లో సహకారం



-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక జోన్ ఏర్పాటునకు రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. మంగళవారం హైటెక్స్‌లో 23వ బయో ఆసియా సదస్సు--2026 ప్రారంభమైన సందర్భంగా... లైఫ్ సైన్సెస్‌లో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్‌లతో రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు తెలంగాణలో తాము పెట్టదలచుకున్న పెట్టుబడులను ప్రకటిస్తూ ఒప్పందాలు చేసుకున్నాయి.

**ఇవీ ఒప్పందాలు**

ఫ్రాన్స్‌లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుంచి విడిపోయిన గ్లోబల్ కనరీ?ుయమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, తన జీసీసీ కార్యకలాపాలను 42,000 చ.అ సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను కల్పించనుంది.
జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన... వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది.
ఏఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రెడెన్స్ ఐఎన్సీ.. ఏఐ ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్‌పై కీలక సేవలు అందించిన సంస్థ, తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం 18వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించనుంది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత ఆధునికత రానుంది. భారత లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపెల్లెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్ట్ 12 ఎకరాల స్థలంలో 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది.

# ద్వైపాక్షిక బంధం... గ్లోబల్ స్థాయికి!

ముంబై

భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో నూతన శకానికి తెర లేచింది. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. వాటిని 'ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యం'గా తీర్చిదిద్దుకోవాలని నిశ్చయించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధాని నరేంద్ర మోదీ నడుమ జరిగిన చర్చల్లో ఈ మేరకు కీలక ఒప్పందం కుదిరింది. రక్షణ, వర్తకం మొదలుకుని అరుదైన ఖనిజాల దాకా అన్ని రంగాల్లోనూ పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని నేతలు నిర్ణయించారు. ఈ దిశగా రక్షణ, అత్యంత అధునాతన టెక్నాలజీ, సంప్రదాయేతర ఇంధన వనరులు, ఆరోగ్యం తదితరాలకు సంబంధించి ఇరు దేశాల నడుమ 21 కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఫ్రెంచి రక్షణరంగ దిగ్గజం సఫ్రాన్ సంయుక్తంగా భారత్‌లో హమ్మర్ క్షిపణుల తయారీ, భారత, ఇరుదేశాల సైన్యంలో పరస్పరం అధికారుల నియామకం తదితరాలు వీటిలో ఉన్నాయి. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచి?చన మాక్రాన్‌తో మంగళవారం సాయంత్రం మోదీ ముంబైలో సమావేశమయ్యారు. పలు అంశాలపై ఇరువురూ లోతుగా చర్చించారు. భారత్--ఫ్రాన్స్ ద్వైపాక్షిక బంధాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని తీర్మానించారు. అనంతరం మోదీ, మాక్రాన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.



**కీలక భాగస్వామ్యం: మోదీ**

ప్రపంచం ప్రస్తుతం అత్యంత అస్థిర దశ గుండా సాగుతోందని మోదీ అభిప్రాయపడ్డారు.ఈ పరిస్థితుల్లో స్థిరత్వ స్థాపనలో భారత్, ఫ్రాన్స్ భాగస్వామ్యం కీలకపాత్ర పోషించగలదని విశ్వాసం వెలిబుచ్చారు. ఫ్రాన్స్ నైపుణ్యం, భారత వనరులు ఒక్కతాటిపైకి వస్తే అద్భుతాలు జరుగుతాయన్నారు. ఇరుదేశాలదీ ఎలాంటి హద్దులూ లేని ఆదర్శ భాగస్వామ్యం. ఇరు దేశాల మధ్య మొదటినుంచీ ప్రత్యేక సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయి"అని చెప్పారు. భారత్‌కు అత్యంత పురాతన వ్యూహాత్మక భాగస్వాముల్లో ఫ్రాన్స్ ఒకటని ఆయన గుర్తు చేశారు. "మాక్రాన్‌తో తాజా భేటీ ద్వారా ఈ బంధాన్ని ఎన్నడూ లేనంతగా ముందుకు తీసుకెళ్లాం. ఇరు దేశాలు పరస్పర విశ్వాసం, ఉమ్మడి విజన్‌తో కలసి సాగనున్నాయి. ఇది కేవలం వ్యూహాత్మక బంధం మాత్రమే కాదు. ప్రపంచ ప్రగతికి బాటలు పరిచే కీలక బంధం"అని ప్రకటించారు. ఉగ్రవాదం కూడా మాక్రాన్‌తో చర్చల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచి?చనట్టు ప్రధాని తెలిపారు. దాన్ని అన్ని రూపాల్లోనూ తుదముట్టించేందుకు ఇరు దేశాలూ కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పారు.

**సంస్కరణలతోనే సమాధానం**

ఉక్రెయిన్, పశి?చమాసియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు ఇతర చోట్ల యుద్ధ మేఘాలు ఇంకా తొలగలేదని మోదీ గుర్తు చేశారు. "ఈ కల్లోల పరిస్థితుల నుంచి గట్టెక్కించగలిగేది ప్రజాస్వామిక విలువలే అన్నదే భారత్, ఫ్రాన్స్ వైఖరి. ఐరాస వంటి అంతర్జాతీయ సంస్థలను సమూలంగా సంస్కరించినప్పుడే ఈ అంతర్జాతీయ సవాళ్లకు సజావైన పరిష్కారాలు లభిస్తాయి ఆ ప్రయత్నాలకు భారత్, ఫ్రాన్స్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తాయి. ఎందుకంటే రెండు దేశాలూ బహుళ ధ్రువ ప్రపంచాన్నే కోరుతున్నాయి"అని వివరించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ ఇటీవలే తన చరిత్రలోనే అతి పెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని మోదీ గుర్తు చేశారు. అది భారత్, ఫ్రాన్స్ సంబంధాలకు కూడా ఎంతగానో ఊపునిచ్చే పరిణామమేనని ఆయన చెప్పారు. "ఇరు దేశాల ప్రజలు, కంపెనీలు ఇకపై రెండు పన్నులు కట్టాల్సిన దురవస్థ తప్పింది. పరస్పర వర్తకం, పెట్టుబడులు తదితరాలను నూతన శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాలకు ఈ ఒప్పందాలు సరికొత్త రోడ్‌మ్యాప్‌గా నిలిచాయి"అన్నారు.

**హెలికాప్టర్ నిర్మాణ కేంద్రం ప్రారంభం**

కర్నాటకలోని వెమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ల నిర్మాణ కేంద్రాన్ని ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇరుదేశాల మధ్య పరస్పరం నెలకొన్న లోతైన విశ్వాసానికి ఈ ప్లాంట్ ప్రారంభమే తాజా నిదర్శనమని మోదీ ఈ సందర్భంగా అన్నారు. "మౌంట్ ఎవరెస్టును మించిన ఎత్తుల్లో ఎగరగల సామర్థ్యమున్న ఏకైక హెలికాప్టర్‌ను ఇరుదేశాలూ కలిసి భారత్‌లో సంయుక్తంగా తయారు చేయనుండటం నిజంగా గర్వకారణం. వాటిని ప్రపంచమంతటికీ ఎగుమతి చేయనున్నాం"అని ప్రకటించారు. ఈ హెలికాప్టర్ల తయారీ ప్లాంటు ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ జాయింట్ వెంచర్

**భారత్ అత్యంత విశ్వసనీయ భాగస్వామి: మాక్రాన్**

ఫ్రాన్స్‌కు భారత్ అత్యంత విశ్వసనీయ భాగస్వామి అని మాక్రాన్ పేర్కొన్నారు. రఫేల్‌యుద్ధ విమానాలు మొదలుకుని జలాంతర్గాముల దాకా రక్షణ రంగంలో ఇరు దేశాల నడుమ పరస్పర సహకారం నానాటికీ పెంపొందుతోందని హర్షం వెలిబుచ్చారు. ఉగ్రవాదంపై పోరాటంలో కూడా భారత్, ఫ్రాన్స్ పరస్పరం మరింతగా సహకరించుకుంటాయని ప్రకటించారు. భారత్‌లో తనకు లభించిన అపూర్వ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. మాక్రాన్‌కు భారత్‌లో ఇది నాలుగో అధికారిక పర్యటన.

**ఇన్నొవేషన్ల సారథి భారత్: మాక్రాన్**

"గ్లోబల్ ఇన్నొవేషన్‌లో భారత్ కేవలం భాగస్వామి కాదు. సిలికాన్ వ్యాలీ మొదలుకుని టెక్నాలజీ, సంస్కృతి దాకా అన్ని రంగాల్లోనూ సారథి స్థానంలో రాణిస్తోంది" అంటూ మాక్రాన్ ప్రశంసించారు. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోదీతో కలిసి 'ఇండియా--ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నొవేషన్'ను ఆయన ఆవిష్కరించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని ప్రజల భాగస్వామ్యంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని నేతలు వివరించారు. ఇందులో భాగంగా పరిశ్రమలు, స్టార్టప్‌లు, చిన్న--మధ్య తరహా పరిశ్రమలు, విద్యార్థులు, రక్షణ రంగంలో పరిశోధనలు, స్వచ్ఛ ఇంధనం, అంతరిక్షం, నూతన టెక్నాలజీలు తదితర రంగాల్లో పరిశోధనలకు మరింత ఊపు లభిస్తుందని మోదీ అన్నారు. ఇన్నొవేషన్ ఇయర్‌లో భాగంగా ఆరోగ్యం, డిజిటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఇండో--ఫ్రెంచ్ ఏఐ సెంటర్లను స్థాపించనున్నారు. ఫ్రాన్స్‌లో భారత్ త్వరలో స్వామి వివేకానంద కల్చరల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

**మెరీన్ డ్రైవ్‌లో మాక్రాన్ జాగింగ్!**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మా క్రాన్ మంగళవారం ఉదయం బాంబేలోని మెరీన్ డ్రైవ్‌లో జాగింగ్ చేశారు. నీలిరంగు టీ షర్టు, నలుపు షార్ట్స్, రన్నింగ్ షూస్ ధరించిన ఆయన జాగింగ్ చేస్తున్న వారితో కలిసి పోటాపోటీగా పరుగు తీశారు. భద్రతా సిబ్బంది మారువేషాల్లో కాస్త వెనకగా ఆయనను అనుసరించారు. ఈ సందర్భంగా ముంబై పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మాక్రాన్‌ను గుర్తు పట్టిన పలువురు ఆయన్ను తమ స్మార్ట్ ఫోన్లలో బంధించారు. అవన్నీ వైరల్‌గా మారాయి. మాక్రాన్ విదేశీ పర్యటనల్లో కూడా జాగింగ్ కొనసాగిస్తుంటారు.

**బాలీవుడ్ తారలతో మాక్రాన్ దంపతుల భేటీ**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత పర్యటనలో తారల తళుకులు చోటుచేసుకున్నాయి. పలువురు బాలీవుడ్ తారలతో మాక్రాన్, బ్రిగెటీ దంపతులు మంగళవారం భేటీ అయ్యారు. సినీ పరిశ్రమపరంగా భారత్, ఫ్రాన్స్ సంబంధాల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై వారితో రెండు గంటలకు పైగా చర్చించారు. తాజ్‌మహల్ ప్యాలెస్ హోటల్లో జరిగిన ఈ సమావేశంలో జోయా అక్తర్, షబానా అజ్మీ, మనోజ్ బాజ్‌పాయ్, అనిల్ కపూర్, కబీర్ ఖాన్, రిచా చద్దా తదితరులు పాల్గొన్నారు. 2008లో ఆస్కార్ అవార్డులు గెలుచుకున్న స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్రమంటే తనకెంతో ఇష్టమని బ్రిగెటీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# సిద్ధార్థ్‌రెడ్డికి జైలు

న్యూఢిల్లీ

రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఏపీలో సంచలనం సృష్టించిన వర్ధమాన సినీనటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. సుదీర్ఘ న్యాయ పోరాటం, దశాబ్దాల నిరీక్షణ అనంతరం సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ప్రత్యూష ప్రియుడు సిద్ధార్థ్ రెడ్డిని దోషిగా తేలుస్తూ, అతనికి విధించిన శిక్షను అనుభవించేందుకు నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈమేరకు జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ గుడిపల్లి సిద్ధార్థ్ రెడ్డి, శిక్షను పెంచాలని కోరుతూ ప్రత్యూష తల్లి సరోజినీ దేవి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. తుది తీర్పును వెల్లడించింది. మెరిట్స్ లేవంటూ సిద్ధార్థ్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది. గత నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.



**సుప్రీంకోర్టు తీర్పు--12 కీలక పాయింట్లు**

జస్టిస్ మనోజ్ మిశ్రా తీర్పును చదువుతూ 12 అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నట్లు వెల్లడించారు.

హత్య అనే వాదన చెల్లదు: ప్రత్యూషను గొంతు నులిమి చంపారన్న ఆరోపణలకు సరైన ఆధారాలు లేవు. హత్య కోణాన్ని కోర్టు తోసిపుచ్చింది.

విషమే ప్రాణం తీసింది: అందుబాటులో ఉన్న మెడికల్ రిపోర్టులు, ప్రత్యక్ష సాక్ష్యాల ప్రకారం.. ఆమె మరణం కచ్చితంగా విషం తీసుకోవడం వల్లనే సంభవించినట్లు రూఢీ అయ్యింది.

అత్యాచారం జరగలేదు: సిద్ధార్థ్ రెడ్డి ప్రత్యూ షపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలు రుజువు కాలేదు.

ఆలస్యపు ఆరోపణలు: కేసు విచారణ చాలా కాలం జరిగా క, ఆలస్యంగా అత్యాచారం, హత్య జరిగిందంటూ చేసిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవడం కష్టసాధ్యం.

డాక్టర్ మునిస్వామిపై ఆగ్రహం: ఈ కేసులో అత్యంత కీలకమైన పోస్టుమార్టం నివేదికను అందించిన డాక్టర్ బి.మునిస్వామి తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఆయన సమర్పించిన నివేదిక 'అన్‌ప్రొఫెషనల్'గా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

ముందస్తు లీకులు: నివేదికను అధికారికంగా సమర్పించకముందే, అసంపూర్తి సమాచారాన్ని బయటపెట్టడం వల్ల కేసు దారి మళ్లిందని, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది.

సాక్షి నం. 34 కీలకం: సాక్షి నంబర్ 34 వాంగ్మూలం విశ్వసనీయంగా ఉందని, అది తీర్పులో కీలకపాత్ర పోషించిందని ధర్మాసనం తెలిపింది.

నిందితుడికి వ్యతిరేకంగా: పరిస్థితుల ప్రభావం, సాక్ష్యాలు స్పష్టంగా నిందితుడికి వ్యతిరేకంగా ఉన్నాయి.

ప్రమాదవశాత్తు కాదు: కూల్‌డ్రింక్‌లో ఏదో కలిపామని, అది ప్రమాదవశాత్తు జరిగిందన్న డిఫెన్స్ వాదనను కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

విషం కొన్నది అతడే: ఆత్మహత్య చేసుకోవడానికి ఉపయోగించిన 'నొవాక్రాన్'అనే పురుగుల మందును సిద్ధార్థ్ రెడ్డే కొనుగోలు చేశాడన్న విషయం రుజువైంది. ఇది ఆత్మహత్యకు ప్రేరేపించడమే.

ఆ తీర్పు వర్తించదు: వెల్లూరు కేసులో ఇచ్చిన తీర్పును ఈ కేసులో అన్వయించుకోలేమని కోర్టు స్పష్టం చేసింది.

సర్వైవింగ్ పార్ట్‌నర్‌దే బాధ్యత: ఇది అత్యంత కీలకమైన అంశం. ఇద్దరు వ్యక్తులు పరస్పర అంగీకారంతో ఆత్మ హత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. అందులో ఒకరు చనిపోయి, మరొకరు బతికితే.. చట్టప్రకారం బతికున్న వ్యక్తి ఆ మరణానికి బాధ్యుడవుతాడు. ఈ చట్టపరమైన అంశం ఆధారంగానే సిద్ధార్థ్‌రెడ్డిని దోషిగా కోర్టు నిర్ధారించింది.

**ఆ రోజు ఏం జరిగింది?**

2002 ఫిబ్రవరి 23 సాయంత్రం.. సినీ పరిశ్రమ ఉలిక్కిపడింది. అప్పుడప్పుడే వెండితెరపై తళుక్కుమంటున్న యువనటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ్ రెడ్డిలు పెద్దలు పెళ్లికి అంగీకరించలేదన్న కారణంతో ఆత్మహత్యకు యత్నించారు. కూల్‌డ్రింక్‌లో విషం (పురుగుల మందు) కలుపుకొని తాగారు. వెంటనే ఇద్దరినీ హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఫిబ్రవరి 24న ప్రత్యూష కన్నుమూసింది. సిద్ధార్థ్ రెడ్డి ప్రాణాలతో బయటపడ్డాడు.

ప్రత్యూష మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇది ఆత్మహత్య కాదని, సిద్ధార్థ్ రెడ్డే ఆమెను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సిద్ధార్థ్ రెడ్డికి రాజకీయ నేపథ్యం ఉండటంతో కేసును నీరుగారుస్తున్నారని అప్పట్లో ఆందోళనలు జరిగాయి. తొలుత ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు.. సిద్ధార్థ్ రెడ్డిని ఆత్మహత్యకు ప్రేరేపించిన దోషిగా తేల్చుతూ ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా విధించింది. దీనిపై సిద్ధార్థ్ రెడ్డి హైకోర్టుకు వెళ్లగా, శిక్షను రెండేళ్లకు తగ్గిస్తూ తీర్పునిచ్చింది.

## ఒకే ఫైలు.. ఒకే సంతకం.. వేర్వేరు న్యాయమా?



న్యూఢిల్లీ

'ఒకే ఫైలు.. ఒకే సంతకం.. కానీ ఆ ఫైలును ఆమోదించిన నాటి గనులశాఖ మంత్రి, అంతకుముందు పనిచేసిన కార్యదర్శి ఇద్దరూ ఈ కేసు నుంచి విముక్తి పొందారు. వారెవరూ విచారణ ఎదుర్కోవడం లేదు. కానీ.. వారికింద పనిచేసిన నన్ను మాత్రమే టార్గెట్ చేసి, ఇంకా విచారణ ఎదుర్కోవాలనడం ఎక్కడి న్యాయం?' అని సీనియర్ ఐఏఎస్ అధికారిణి వై.శ్రీలక్ష్మి సుప్రీంకోర్టులో ఆవేదన వ్యక్తం చేశారు. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) కేసులో తనపై ఉన్న అభియోగాలను కొట్టేయాలంటూ శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట శ్రీలక్ష్మి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. ఈ కేసులో శ్రీలక్ష్మిని బలిపశువును చేశారని, అసలు నిర్ణయాధికారం ఉన్నవారు బయటపడ్డారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ కేసులో మొదట 9 మందిని నిందితులుగా చేర్చారని తెలిపారు. ఇందులో అప్పటి గనులశాఖ మంత్రి (సబితా ఇంద్రారెడ్డి), అప్పటి ప్రభుత్వ కార్యదర్శి (కృపానందం) తదితరులున్నారని చెప్పారు. కోర్టుల ద్వారా వారు ఈ కేసు నుంచి బయటపడ్డారని గుర్తుచేశారు. 'బాధ్యతలు స్వీకరించిన కొత్తలోనే శ్రీలక్ష్మి ఈ ఫైలును డీల్ చేశారు. నిర్ణయాధికారం ఉన్న ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సేఫ్‌గా బయటపడగా.. కేవలం ఒక అధికారిణిని మాత్రమే ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిప్పడం వివక్ష చూపడమే' అని పేర్కొన్నారు. ఒకే తరహా ఆరోపణలు ఎదుర్కొన్న ఇతరులకు ఊరట లభించినప్పుడు శ్రీలక్షి?మకి ఎందుకు వర్తించదని ప్రశ్నించారు.

**కేంద్రం చెప్పిందే చేశాం.. ఉల్లంఘన జరగలేదు**

ఓఎంసీకి మైనింగ్ లీజులు ఇచ్చే సమయంలో.. ప్రభుత్వ ఉత్తర్వులో క్యాప్టివ్ మైనింగ్ (సొంత పరిశ్రమల అవసరాలకు మాత్రమే ఖనిజాన్ని వాడుకునే) అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగానే శ్రీలక్ష్మి తొలగించి అక్రమాలకు పాల్పడ్డారన్న సీబీఐ ప్రధాన ఆరోపణపై న్యాయవాది దవే అభ్యంతరం వ్యక్తం చేశారు. 'జాతీయ ఖనిజ విధానం ప్రకారం.. మైనింగ్ లీజుల్లో క్యాప్టివ్ వంటి షరతులు విధించకూడదని, అది నిబంధనలకు విరుద్ధమని కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. కేంద్రం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించిన అధికారిణిని.. నిబంధనలు ఉల్లంఘించారని నిందించడం విడ్డూరం' అని చెప్పారు. ఐరన్ ఓర్ మేజర్ మినరల్ అయినందున, లీజుల కేటాయింపులో తుది నిర్ణయం కేంద్రానిదేనని, రాష్ట్రం కేవలం సిఫార్సు మాత్రమే చేస్తుందని తెలిపారు. అంతేగాక అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలంటే లంచం అడిగి తీసుకోవడం, తద్వారా లబ్ధి పొందినట్లు ఆధారాలుండాలని చెప్పారు. కానీ శ్రీలక్ష్మి విషయంలో ఎక్కడా డబ్బు చేతులు మారినట్లుగానీ, ఆమె ఖాతాల్లోకి నగదు వచ్చినట్లుగానీ ఆధారాలు లేవని తెలిపారు. నీరజ్ దత్తా కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఉటంకించారు. కేవలం ఆరోపణల ఆధారంగా అవినీతి ముద్ర వేయలేమని సిద్ధార్థ దవే చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శ్రీలక్ష్మి సోదరి భర్త (రాకేష్‌బాబు) 2005--09 మధ్య ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారని, దీనివెనుక క్విడ్ ప్రో కో ఉందన్న కోణంలో విచారణ జరిగిందని తెలిపారు. సాక్షుల జాబితాలోని ఎల్.డబ్ల్యూ--8 వాంగ్మూలం ప్రకారం డబ్బు డిమాండ్ చేసినట్లు తెలిసిందని, అధికార దుర్వినియోగం (సెక్షన్ 13(1)(డీ)) జరిగిందని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ ఎం.ఎం.సుందరేష్ ధర్మాసనం.. కేసు విచారణ దశలో ఉన్నందున తాము ఇప్పుడు మెరిట్స్‌లోకి వెళ్లలేమని, సాక్ష్యాధారాలను ఇక్కడ పరిశీలించలేమని స్పష్టం చేసింది. పిటిషనర్ లేవనెత్తిన సమాన న్యాయం, కేంద్రప్రభుత్వ ఉత్తర్వులు, ఇతర సాంకేతిక అంశాలన్నీ ట్రయల్ కోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. ట్రయల్ కోర్టులో ఈ వాదనలను వినిపించుకునే స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉందని పేర్కొంటూ విచారణను ముగించింది.

## హవాయిలో బద్దలైన అగ్నిపర్వతం



అత్యంత భారీ పరిమాణంలో నిప్పు రవ్వలు వేలాది అడుగుల ఎత్తుకు ఎగసిపడుతుంటే ఎలా ఉంటుంది? ఇదుగో, అచ్చం ఇలాగే ఉంటుంది! హవాయి దీవుల్లో కిలవెయా అగ్నిపర్వతం బద్దలైంది. అందులోంచి లావా ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. దాని తాలూకు రెండు పాయలు సోమవారం రాత్రి ఫౌంటేన్ మాదిరిగా పైపైకి ఎగజిమ్మాయి. ఒకటి 1,300 అడుగులు, మరొకటి 1,000 అడుగుల చొప్పున పైకి ఎగశాయి. ఆకాశంలో ఎర్రని కాంతులతో చూపరులను కట్టిపడేశాయి. వాటి తాలూకు బూడిదైతే ఏకంగా 35 వేల అడుగుల ఎత్తు దాకా చేరింది! ఈ దృశ్యాలను లక్షలాది మంది ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించారు. హవాయి నేషనల్ పార్కులోని కిలవెయా ప్రపంచంలో అత్యంత చురుగ్గా ఉన్న అగ్నిపర్వతాల్లో ఒకటి. దాని అడుగున భారీ పగుళ్లున్న కారణంగా మాగ్మా ప్రవాహాలు తరచూ తేలిగ్గా పైకి ఎగదన్నుతూ ఉంటాయి. దాంతో అది పదేపదే బద్దలవుతూ, భారీగా లావాను వెదజల్లుతూ వీక్షకులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ముఖ్యంగా గత డిసెంబర్ 23 నుంచీ ఇప్పటిదాకా కిలవెయా పదేపదే బద్దవుతూ, కొన్ని గంటల వ్యవధిలోనే శాంతిస్తూ వస్తోంది. ఈసారి అది 1.5 కోట్ల క్యూబిక్ అడుగుల మేరకు లావాను వెదజల్లి ఉంటుందని అంచనా! అది ఏకంగా 11 వేల ఒలింపిక్ సైజు స్విమ్మింగ్‌పూల్స్‌ను నింపేందుకు సరిపోతుందట!! ఎప్పట్లాగే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ప్రాణ, ఆస్తినష్టం వంటివేవీ సంభవించలేదు. మూడు వారాల తర్వాత కిలవెయా మరోసారి బద్దలవుతుందని భావిస్తున్నారు.

## సంపాదకీయం

# ప్రపంచ భద్రతపై 'అణు'మేఘాలు!

అమెరికా –రష్యా దేశాల మధ్య అణ్వాయుధాల నియంత్రణకు మిగిలి ఉన్న ఏకైక రక్షణ కవచం 'న్యూ స్టార్ట్' ఒప్పందం ముగిసింది. 2026 ఫిబ్రవరి 5తో దీని గడువు తీరిపోగా.. రెండు దేశాలూ మంకుపట్టు వీడకపోవడంతో.. కొత్త ఒప్పందం కుదరలేదు. దీంతో ప్రపంచ భద్రతను ప్రమాదంలోకి నెట్టింది. యావత్ భూమండలాన్ని నాలుగైదుసార్లు బూడిద చేయగల స్థాయి అణ్వాయుధాలు ఇప్పటికే ఈ రెండు దేశాల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా కొత్త ఒప్పందం కుదరకపోతే.. ఈ రెండు దేశాల మధ్య మళ్లీ 'న్యూక్లియర్' రేస్ ప్రారంభమయ్యే ప్రమాదం పొంచిఉంది. అదే జరిగితే మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. మాన్‌హట్టన్ ప్రాజెక్టు పేరుతో 1942లో అణుబాంబుల తయారీని ప్రారంభించిన అమెరికా.. 1945 జులైలో మొట్టమొదటి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అమెరికాను చూసి సోవియట్ యూనియన్ 1943లో తన అణుబాంబుల తయారీ ప్రాజెక్టును మొదలుపెట్టి 1949లో తొలి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అప్పటి నుంచి అగ్రరాజ్యాలుగా ఉన్న ఆ రెండు దేశాల మధ్య న్యూక్లియర్ రేస్ ప్రారంభమైంది. మధ్యలో కొన్ని ఒప్పందాలవల్ల వాటిని నియంత్రించగలిగినా.. ఇప్పటికీ ఆ రెండు దేశాల దగ్గర అణ్వాయుధాలు గుట్టలుగా పడి ఉన్నాయి. అంతర్జాతీయ రక్షణ సంస్థల అంచనాల ప్రకారం ప్రస్తుతం అమెరికా వద్ద 5,044 న్యూక్లియర్ వెపన్స్ ఉండగా.. అదే రష్యా వద్ద 5,580 అణు బాంబులు ఉన్నాయి. అణ్వాయుధాలతో ప్రపంచానికి తీవ్ర ప్రమాదమని గుర్తించిన ఈ అగ్రరాజ్యాల గత పాలకులు వీటి నియంత్రణ కోసం కొన్ని ఒప్పందాలు చేసుకొని పాటించారు. 1970 దశకంలో కుదుర్చుకున్న కుదిరిన 'సాల్ట్– 1', 'సాల్ట్– 2' ఒప్పందాల వల్ల అణ్వాయుధాల తయారీ పరుగుకు కొంత మేరకు బ్రేకులుపడ్డాయి. 1987లో కుదిరిన 'ఐఎన్ఎఫ్' ఒప్పందం ద్వారా మధ్యశ్రేణి దూరం వెళ్లే క్షిపణులను పూర్తిగా నిషేధించారు. అయితే 2019లో అమెరికా దీని నుంచి వైదొలగింది. సోవియట్ యూనియన్ విడిపోతున్న సమయంలో 1991లో కుదిరిన 'స్టార్ట్–1' ఒప్పందం చరిత్రలోనే అతిపెద్ద నిరాయుధీకరణకు దారితీసింది. అప్పుడు చాలా వరకు అణువార్ హెడ్లను నిర్వీర్యం చేశారు. 'స్టార్ట్–2' ఒప్పందం ద్వారా మల్టిపుల్ వార్ హెడ్లను నిషేధించే ప్రయత్నం జరిగింది. 2002 వచ్చిన 'సార్ట్' లో వచ్చిన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం రెండు దేశాల మధ్య ఆయుధాలను గణనీయంగా తగ్గించింది. చివరగా 2010లో కుదిరిన 'న్యూ స్టార్ట్' ఒప్పందం ద్వారా రెండు దేశాలు మోహరించే అణ్వాయుధాల సంఖ్యను 1,550 కే పరిమితం చేసింది. ఇప్పుడు ఈ గడువు తీరిపోవడంతో పాత కథ మళ్లీ మొదటికొచ్చింది. అమెరికా –రష్యా దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరడానికి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిజానికి న్యూ స్టార్ట్ ఒప్పందం గడువు ముగిసే సమయానికి.. ఎలాంటి షరతులు లేకుండా దీన్ని కనీసం ఒక ఏడాది పాటు స్వచ్ఛందంగా పొడిగించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రతిపాదన తెచ్చారు. కానీ అమెరికా దానికి ససేరా అన్నది. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలుపెట్టిన తర్వాత అమెరికా –రష్యా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికా తమను వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నదని, అణు స్థావరాల తనిఖీలను రష్యా నిలిపి వేసింది. అమెరికా అధికారులు తమ భూభాగంలోకి అడుగుపెట్టడానికి వీల్లేదని చెప్పింది. దీంతో తనిఖీలకు అనుమతించకుండా.. కేవలం కాగితాలద ఒక ఏడాది ఒప్పందం పొడిగిస్తామంటే పారదర్శకత ఉండదని అమెరికా వాదించింది. మరోవైపు కొత్త మెరుగైనా ఒప్పందం కావాలని, చైనాను చేర్చాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేసింది. కేవలం రష్యా, అమెరికా మాత్రమే ఒప్పందం చేసుకుంటే లాభం లేదని, ఇప్పుడు చైనా కూడా విపరీతంగా అణుబాంబులను తయారు చేస్తున్నదని, కాబట్టి చైనాను కూడా ఈ ఒప్పందంలో కలపాలని అమెరికా పట్టుబడుతున్నది. చైనా దీనికి ఒప్పుకోవడం లేదు. దీంతో చర్చలు ఆగిపోయినట్టు తెలుస్తున్నది. గత ఒప్పందాల వల్ల ఒక దేశం మరో దేశానికి సంబంధించి అణు స్థావరాలను 18 సార్లు తనిఖీ చేసే అవకాశముండేది. కొత్త ఒప్పందం కుదరకపోవడంతో ఆ అవకాశం లేదు. దీంతో పారదర్శకత లోపించి.. ఒకరిపై ఒకరు అనుమానంతో రెండు దేశాలూ అధిక సంఖ్యలో అణ్వాయుధాలు తయారు చేసే ప్రమాదమున్నది. పరిమితులు లేకపోవడంతో పాతవాటినీ ఆధునీకరించడంతోపాటు కొత్త వాటిని కూడా తయారు చేసుకునే వీలుంది. దీనికి తోడు ఇప్పుడు ఎఐ టెక్నాలజీ కూడా వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను న్యూక్లియర్ వెపన్స్‌కు వాడితే.. ఏ చిన్న టెక్నికల్ పొరపాటు జరిగినా.. మనుషులతో సంబంధం లేకుండానే.. బాంబులు వాటంతట అవే ప్రయోగించబడే ముప్పు సైతం పొంచి ఉన్నది. ఈ ఆయుధాల రేసుకోసం వినియోగించే అధిక వ్యయం వల్ల ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సైతం పక్కనపెట్టే ప్రమాదమున్నది. రెండు దేశాల మధ్య పంతాలు చూస్తుంటే.. ఇప్పటికిప్పుడు కొత్త ఒప్పందం కుదిరే పరిస్థితులు కనిపించడం లేదు. కానీ పరిష్కార మార్గాలు పూర్తిగా మూసుకుపోలేదు. ముందుగా అమెరికా –రష్యా కనీస స్థాయి చర్చలను పునరుద్ధరించడం అవసరం. డేటా మార్పిడి, పరిమిత తనిఖీలు, కొత్త సాంకేతిక ఆయుధాలపై ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలను మరింత సక్రియంగా ఉపయోగించాలి. భద్రత కోసం రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి.. దౌత్యమార్గాలను ఎంచుకోవాలి. భారత్, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ లాంటి దేశాలను సైతం కలుపుకొని పోయి.. అందరూ కలిసి ఒకే వేదికపై మాట్లాడుకోవాలి. ఎందుకంటే అణుయుద్ధం వస్తే గెలిచే దేశం అంటూ ఏదీ ఉండదు. మిగిలేది బూడిద మాత్రమే అనే విషయాన్ని అగ్రరాజ్యాల పాలకులు గుర్తించాలి.

# వంటనూనెల్లో స్వావలంబన దిశగా తెలంగాణ

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వంట నూనెల దిగుమతి భారం ఒక తీరని లోటుగా మారుతోంది. ఏటా సుమారు రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని మనం కేవలం పామ్ ఆయిల్ దిగుమతుల కోసమే వెచ్చిస్తున్నాం. ఈ నేపథ్యంలో, దేశాన్ని వంట నూనెల రంగంలో 'ఆత్మనిర్భర్' గా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకమైన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్‌ను ప్రవేశపెట్టాయి.. ఈ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం, ముఖ్యంగా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఒక నిశ్శబ్ద విప్లవానికి నాంది పలికింది. తెలంగాణ ప్రభుత్వం వంట నూనెల దిగుమతి భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం సాగుకే పరిమితం కాకుండా, దానిని పారిశ్రామికాభివృద్ధితో అనుసంధానించటం ద్వారా రాష్ట్ర గ్రాణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మారుస్తోంది. ఆయిల్ పామ్ సాగు కేవలం పొలాల్లోనే కాకుండా, పరిశ్రమల స్థాపనలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. పండించిన గెలలను (ఈఈః) తక్షణమే ప్రాసెస్ చేయాల్సి ఉండటంతో, ప్రతి సాగు జోన్‌లో ప్రాసెసింగ్ మిల్లుల నిర్మాణం యుద్ధ ప్రతిపాదికన జరుగుతోంది. ఉపాధి విషయానికి వస్తే ఒక్కో ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా వందలాది మందికి నేరుగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఒకప్పుడు ఆయిల్ పామ్ అంటే కేవలం కోస్తా తీర ప్రాంత పంట అనే అపోహ ఉండేది. కానీ నేడు తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్, జనగామ, సిద్ధిపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఈ పంట ఆశాజనకమైన ఫలితాలను ఇస్తోంది. క్షేత్రస్థాయిలో మేము గమనించిన ప్రధాన మార్పు 'ప్రభుత్వ భరోసా'. గతంలో కొన్ని ప్రైవేటు కంపెనీల వైఫల్యాల వల్ల రైతుల్లో నెలకొన్న అపనమ్మకాన్ని తొలగించి, ఆయిల్ ఫెడ్ నేరుగా రంగంలోకి దిగడం సాగు విస్తరణకు బలమైన ఊతాన్నిచ్చింది. ఈ విప్లవం విజయవంతం కావడం వెనుక వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిల సమన్వయం కీలకమైంది. ప్రతి జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్లు ఉండాలన్నది మంత్రి ఆశయం. ప్రైవేటు కంపెనీలు జాప్యం చేస్తే, ఆ జోన్లను రద్దు చేసి ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామని ఆయన కఠినంగా వ్యవహరిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నారు.. ఆయిల్ ఫెడ్ చైర్మన్ హోదాలో క్షేత్రస్థాయిలో ఉమ్మడి 10 జిల్లాల్లో పది లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో రైతుల్లో నమ్మకాన్ని నింపుతున్నారు. ఉమ్మడి పది జిల్లాలలో 10 లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, రైతులకు సాంకేతిక ఆర్థిక భరోసాను అందిస్తున్నారు. ఆయిల్




పామ్ రైతుకు ఒక రకంగా 'పెన్షన్' వంటి పంట. సంప్రదాయ పంటలతో పోలిస్తే ఇది అత్యధిక ఆదాయాన్నిస్తుంది. ఒక ఎకరా తోట ద్వారా ఏడాదికి సగటున (ప్రారంభంలో 6 నుంచి ఆ పైన) 10 నుండి 12 టన్నుల గెలల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం టన్ను ధర సుమారు ?20,456– (జనవరి 2026 నాటికి) ఉంది. అంటే, ఎకరాకు అన్ని ఖర్చులు పోను ఏడాదికి ? 1.5 లక్షల నుండి? 2 లక్షల నికర ఆదాయం రైతుకు లభిస్తుంది. సూక్ష్మ నీటి పారుదల ద్వారా ఇతర పంటల కంటే 40% నీటిని ఆదా చేయవచ్చు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట వద్ద ఆయిల్ ఫెడ్ నిర్మించిన ప్రాసెసింగ్ మిల్లు తెలంగాణ గర్వించదగ్గ సాంకేతిక అద్భుతం. సుమారు ?300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ మిల్లు ఆరంభ దశలో గంటకు 30 మెట్రిక్ టన్నుల గెలలను క్రష్ చేసే సామర్థ్యం కలిగి ఉంది, దీనిని భవిష్యత్తులో 60 ్ఖఊ కి విస్తరించే అవకాశం ఉంది. ఇది 'జీరో వేస్ట్' టెక్నాలజీతో పని చేస్తుంది. ఇక్కడ వెలువడే వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు కూడా అనుసంధానించబడి ఉన్నాయి. ఇది రైతులకు స్థానికంగానే మార్కెటింగ్ భరోసాను కల్పిస్తోంది. ఇందులో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, అత్యాధునిక రిఫైనరీ మరియు నీటి పునర్వినియోగం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇది సిద్దిపేటతో పాటు యాదాద్రి భువనగరి, జనగామ, మహబూబాబాద్, గద్వాల్, నారాయణపేట జిల్లాల రైతులకు కూడా ప్రయోజనం చేకూ ర్చనుంది. గతంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ధృవీకరించిన మేలురకం మొక్కలను మాత్రమే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, ఇతరులకు 90% డ్రిప్ రాయితీనిస్తోంది. అలాగే, మొక్కలు నాటిన మొదటి నాలుగేళ్లలో నిర్వహణ కోసం ఎకరానికి సుమారు ?52,000 వరకు రాయితీ నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయబడుతోంది. తెలంగాణను 'ఆయిల్ పామ్ హబ్'గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ జిల్లాల రైతులు అద్భుతంగా స్పందిస్తున్నారు. ప్రైవేటు సంస్థ ల వైఫల్యం తర్వాత పగ్గాలు చేపట్టిన ఆయిల్ ఫెడ్, నర్మెట్ట, బీచుపల్లి ఫ్యాక్టరీల ఎర్పాటు ద్వారా పారిశ్రామిక తోడ్పా టును అందిస్తోంది. జర్నలిజం సమాచారాన్ని విశ్లేషిస్తే, లైజనింగ్ వ్యవస్థ దాన్ని అమలులోకి తెస్తుంది. ఈ రెండింటి సమన్వయంతో తెలంగాణ రైతు పాలిట ఆయిల్ పామ్ సాగు నిజమైన 'అక్షయ పాత్ర'గా నిలవబోతోంది.

# సర్వదేవతావ్రతాల పూజలకు ఉద్దిష్టం ఫాల్గుణం

శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన మాసాల్లో ఫాల్గుణం ఒకటి. పూర్ణిమ తిథిలో చంద్రుడు పూర్వ ఫల్గుణి లేదా ఉత్తర ఫల్గుణి నక్షత్ర సపంలో సంచరిస్తే, ఆ మాసాన్ని 'ఫాల్గుణి'గా పరిగణిస్తారు. ప్రధానంగా విష్ణు ప్రీతికరం అంటోంది భాగవతం. చైత్రాది మాసాల క్రమంలో చిట్ట చివరిది ఫాల్గుణం. ఇంతకు ముందు పదకొండు నెలల్లో చేసిన దేవతా పూజలు, వ్రతాలు ఈ చివరి మాసంలో మరో సారి ఆచరించడం విశేషం. అందుకే సర్వ దేవతా వ్రత సమాహారంగా, సర్వవ్రత సింహావ లోకనంగా కనిపిస్తుంది ఫాల్గుణ మాసం. ఫాల్గుణ మాసంలో ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంది. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి పన్నెండు రోజులు పయోవ్రతం ఆచరించి మహా విష్ణువుకు క్షీరాన్నం నివేదిస్తే అభీష్ట సిద్ధి కలుగుతోందని భాగవత పురాణం వివరిస్తోంది. ఆదితి పయోవ్రతం ఆచరించి వామనుడిని పుత్రుడిగా పొందింది. విష్ణుపూజకు 'పయోవ్రతం' విశిష్టమైంది. దీన్ని శు ద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పన్నెండు రోజుల పాటు కొనసాగిస్తారు. సపంలోని నదుల్లో స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యమిచ్చి, విష్ణువును షోడశోపచారాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. పయస్సు అంటే పాలు. అదితి ఈ వ్రతం ఫలితం వల్లే వామనుడు జన్మించాడట. హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, పాలకడలి నుంచి లక్ష్మీదేవి ఇదే మాసంలో జన్మించారు. ఇక మహాత్ములైన శ్రీకృష్ణ చైతన్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతిలు జననం కూడా ఈ మాసంలోనే జరిగింది. అర్జునుడి జన్మ నక్షత్రం కూడా ఇదే కాబట్టి 'ఫల్గుణ' అనే పేరుంది. కురు పాండవుల్లో కొందరు ఫాల్గుణ మాసంలో జన్మించినట్లు చెబుతారు. ఫాల్గుణ బహుళ అష్టమినాడు ధర్మరాజు, ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనులు జన్మించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరుల్ని శుద్ధ తదియనాడు పూజించి నైవేద్యం సమర్పిస్తారు. ఈ మాసంలో రెండు రోజులు వినాయకుణ్ని ఆరాధిస్తారు. శుక్ల పాడ్యమి, చతుర్థినాడు అవిఘ్న, పుత్ర గణపతి వ్రతాల్ని ఆచరిస్తారు. శుద్ధ ద్వాదశి పయోవ్రతానికి చివరిరోజు. ఈ రోజున నరసింహస్వామిని పూజిస్తారు. దివ్యౌషధంగా భావించే ఉసిరిని శుద్ధ ఏకాదశినాడు పూజించి, ఆ చెట్టు వద్దనే 'అమలక ఏకాదశి' వ్రతం నిర్వర్తిస్తారు. దీన్ని 'అమృత ఏకాదశి' గా పరిగణిస్తారు. మదురైలోని నాక్షీ సుందరేశ్వరుల కల్యాణం రోజు ఇది. అందుకే శివపూజ చేస్తారు. వసంత పంచమి నుంచి ఫాల్గుణ పూర్ణిమ ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కనువిందు చేస్తుంది. చలి పూర్తిగా తగ్గదు. నులివెచ్చదనం ప్రాణానికి హాయి కలిగిస్తుంటుంది. ఫాల్గుణ మాసంలో అతి ముఖ్యమైంది వసంతోత్సవం. ఇది కాముని పండుగ, హోలికా పూర్ణిమ, కామ దహనం పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ పర్వదినాన శివుడు, మన్మథుడు, కృష్ణుడు, లక్ష్మీదేవి పూజలందు కుంటారు. ఫాల్గుణ మాసంలో పూర్ణిమ రోజున హోళీ పండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తర ఫల్గుణి కలిసి వస్తే ఆ రోజున మహాలక్ష్మిని షోడశోపచారాలతో ఆరాధించి లక్ష్మీ అష్టోత్తర శతనామాలు కనకధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది. హోళి రోజున లక్ష్మీదేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవాక్కు. కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫాల్గుణ పూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు.ఫాల్గుణ బహుళ పాడ్యమినాడే రావణుడితో యుద్ధానికి వానర సైన్యాన్ని వెంటబెట్టుకొని శ్రీరాముడు లంకకు వెళ్లాడు. చవితినాడు 'సంకట గణేశ' వ్రతం ఆచరిస్తారు. బహుళ అష్టమి నాడు సీతాదేవి భూమి నుంచి ఆవిర్భవించింది. ఫాల్గుణంలో గోదానం, ధనదానం, వస్త్రదానం, గోవిందుడికి ప్రీతి కలిగిస్తాయని శాస్త్రవచనం. అందుకే ఆ రోజున రామాయణాన్ని చదివి, సీతారాముల్ని కొలుస్తారు. ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు రావణ కుమారుడు ఇంద్రజిత్తు, లక్ష్మణుడు మధ్య ప్రారంభమైన సమరం త్రయోదశి దాకా కొనసాగింది. రావణ బ్రహ్మను శ్రీరాముడు అమావాస్య రోజు వధించాడు. బహుళ అమావాస్య నాడు పితృదేవతలకు పిండప్రదానం చేసి, అన్నదానం చేస్తారు.

# అందరి సంక్షేమం కోసమే 'ఏఐ'




గ్లోబల్ సౌత్, న్యూఢిల్లీ వేదికగా తొలిసారి జరుగుతున్న "ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026" ఫిబ్రవరి 16 – 20 వరకు ఐదు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. "పీపుల్, ప్లానెట్, పోగ్రేస్ (ప్రజులు, భూగ్రహం, ప్రగతి" అనే మూడు సూత్రాల ఆధారంగా నిర్వహిస్తున్న ఈ ఏఐ సమ్మిట్–2026లో 30 దేశాలకు పైగా ప్రతినిధులు 700లకు పైగా ప్రతిపాదనలతో పాల్గొంటున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ) సాంకేతికతను పునాదిగా చేసుకొని అభివృద్ధి, పాలన, ప్రజా సేవల అమలులో మెరుగైన విధానాలు అవలంబించడానికి మార్గం సుగమం అయ్యింది. వికసిత్ భారత్–2047 లక్ష్యాలను చేరడానికి ఏఐ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. న్యూఢిల్లీ భారత్ మండపం వేదికగా జరుగుతున్న "ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026"ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, ఇండియా ఏఐ మిషన్, డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా అనబడే సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. భారత ఆర్థిక ప్రగతి వేగాన్ని పెంచడం, మెరుగైన ఫలితాలను పాలనలో సంస్కరణలు చేయడం, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం లాంటి లక్ష్యాల సాధనలో ఏఐ పక్రియను మరింత లాభదాయకంగా వినియోగించడానికి ఈ వేదిక మార్గాలను సూచిస్తుంది. సమ్మిట్ త్రిసూత్రాల్లో "ప్రజలు, భూగ్రహం, ప్రగతి (పీపుల్, ప్లానెట్, పోగ్రేస్)" లను నిర్ణయించుకొని చర్చలు జరుపుతున్నది. ప్రజారోగ్యం(టెలీమెడిసిన్, రోగ నిర్ధారణ, ఔషధ ఆవిష్కరణ), వ్యవసాయం –గ్రాణాభివృద్ధి, (వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ ఉత్పత్తులు పెంచడం, రైతుల ఆదాయం పెంచడం), విద్య(అనువాదాలు, 24/7 బోధనలు, అన్ని స్థాయిల విద్యార్థులకు బోధనలు), ఆర్థికం – వాణిజ్యం (ఆర్థిక భద్రత, సమ్మిళిత అభివృద్ధి, సేవల్లో దక్షత పెంచడం, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట), పాలన – ప్రజా సేవలు(తీర్పుల అనువాదం, సేవలను అర్హులకు అందించడం, పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన పాలన) లాంటి రంగాల్లో ఏఐని వినియోగించి సమూల సానుకూల మార్పులు చేయడానికి అత్యాధునిక ఏఐ టెక్నాలజీ వాడనున్నారు. ప్రజల శ్రేయస్సుతో పాటు భూగ్రహంపై వెలసిన కాలుష్య మబ్బులను తొలగించడం, సమగ్ర ప్రగతికి బాటలు వెయడానికి ఏఐ సాంకేతికతను వినియోగించడం క్రమంగా పెరుగుతోంది. ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026 వేదికగా మూడు సూత్రాలు (పీపుల్, ప్లానెట్, పోగ్రేస్), ఏడు చక్రాలను నిర్ణయించుకొని ముందుకు సాగుతున్నది. ఏఐ సమ్మట్‌లో చర్చించే ప్రధానమైన ఏడు చక్రాల్లో యువ భారత మానవ వనరుల అభివృద్ధి, సామాజిక సాధికారతకా సమ్మిళిత అభివృద్ధి, సురక్షిత – నమ్మకమైన ఏఐ టెక్నాలజీ, స్థితిస్థాపకత–ఇన్నోవేషన్–ఎఫిషియెన్సీ, ఏఐ సమ్మిళిత సైన్స్ వినియోగం, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తేవడం, ఆర్థిక ప్రగతి – సామాజిక శ్రేయస్సుకు ఏఐ అనే అంశాలను గుర్తించారు. ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026లో ప్రధాన "గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజెస్" అంశాలుగా ఏఐ ఫర్ ఆల్(అందరికీ ఏఐ), ఏఐ ఫర్ హర్ (మహిళలకు ఏఐ), ఏఐ ఫర్ యూత్ (యువతకు ఏఐ), ఏఐ పరిశోధనలు, భారత ఏఐ పరిశోధకులు(థింక్ ట్రూనర్స్) అనబడే రంగాలను ఎన్నుకున్నారు. భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడం, మౌళిక వనరుల వృద్ధి, డాటాబేస్, సామర్థ్య అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణలకు ఏఐ సాంకేతికత ఊతం ఇవ్వనున్నది. ప్రభుత్వ పారదర్శక పాలన, ప్రజా సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలు, పరిశోధనలకు ప్రాధాన్యం పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకోవడానికి ఏఐ టెక్నాలజీ ఉపకరించనుందని ఆశిద్దాం.

# నిద్రలేమికి ఈ తప్పులే కారణం!

ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడి సంపాదించేది తినడానికే.. తిన్నది డైజెస్ట్ కావాలన్నా.. ఆరోగ్యంగా ఉండాలన్నా శరీరానికి తగినంత విశ్రాంతి అవసరం. ఉరుకుల పరుగుల జీవితంలో పడుకోవడానికి సమయం కేటాయించడం కూడా చాలా మందికి కష్టమైపోతోంది. నిద్ర కరువైతే అనారోగ్య సమస్యలు ఒకదాని వెంట ఒకటి శరీరంపై దాడి చేస్తాయి. రోజంతా కష్టపడి పని చేసి రాత్రి ఇంటికి రాగానే హాయిగా నిద్రపోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ చాలామందికి బెడ్ ద పడుకోగానే నిద్ర రాదు. స్మార్ట్‌ఫోన్ తీసి రీల్స్ చూడటం లేదా పాత విషయాలను తలుచుకుంటూ గంటల కొద్దీ మేల్కొనే ఉంటారు. దీనివల్ల మరుసటి రోజు పనిలో ఏకాగ్రత దెబ్బతినడమే కాకుండా, చిరాకు, నీరసం ఆవహిస్తాయి. నిద్ర అనేది మన శరీరానికి ఒక రీఛార్జ్ లాంటిది. అది సరిగ్గా లేకపోతే ఆరోగ్యం దెబ్బతింటుంది. అయితే  లైఫ్ స్టైల్ లో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో ఒక అంతర్గత గడియారం ఉంటుంది, దానినే 'సిర్కాడియన్ రిథమ్' అంటారు. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, ఉదయాన్నే ఒకే మ్కి నిద్రలేవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల  శరీరానికి ఎప్పుడు నిద్రపోవాలో ఒక పద్ధతి అలవాటు అవుతుంది. సెలవు రోజుల్లో కూడా ఈ సమయాన్ని మార్చకుండా ఉండటం వల్ల గాఢ నిద్ర పట్టే అవకాశం ఉంటుంది. చాలామంది రాత్రి పూట కూడా కాఫీ లేదా టీ తాగుతుంటారు. వీటిలో ఉండే కెఫిన్ మన మెదడును అలెర్ట్ గా ఉంచుతుంది, దీంతో నిద్ర రాదు. నిద్రపోయే ఆరు గంటల ముందే కెఫిన్ ఉన్న పానీయాలను ఆపేయాలి. అలాగే ఆల్కహాల్ తాగితే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు కానీ, అది నిద్ర నాణ్యతను దెబ్బతీస్తుంది. గాఢ నిద్రకు ఆటంకం కలిగించి అర్ధరాత్రి మెలకువ వచ్చేలా చేస్తుంది. మనం నిద్రపోయే గది ఎలా ఉందనేది మన నిద్రను ప్రభావితం చేస్తుంది. బెడ్ రూమ్ ఎప్పుడూ శుభ్రంగా, ప్రశాంతంగా ఉండాలి. గది ఉష్ణోగ్రత కు అనుకూలంగా ఉండేలా చూసుకోండి. లైట్లు డిమ్ గా ఉంటే శరీరంలో నిద్రను ప్రేరేపించే హార్మోన్లు విడుదలవుతాయి. ముఖ్యంగా పడక గదిని కేవలం నిద్రకు, విశ్రాంతికి మాత్రమే పరిమితం చేయాలి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల నుంచి వచ్చే 'బ్లూ లైట్' మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీనివల్ల మన మెదడు అది పగలు అని పొరబడి నిద్రను దూరం చేస్తుంది. నిద్రపోయే ఒక గంట ముందు నుంచే గాడ్జెట్లను దూరంగా పెట్టడం అలవాటు చేసుకోండి. రీల్స్ చూడటం ఒక వ్యసనంలా మారి  విలువైన నిద్ర సమయాన్ని హరించేస్తుందని గుర్తించాలి. పడుకునే ముందు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి కొన్ని పద్ధతులు పాటించాలి. ఒక మంచి పుస్తకం చదవడం, మెలోడీ సంగీతం వినడం లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అలాగే డీప్ బ్రీతింగ్ (లోతైన శ్వాస) లేదా ధ్యానం చేయడం వల్ల మనస్సులోని ఆందోళనలు తొలగిపోయి శరీరం నిద్రకు సిద్ధమవుతుంది.



# కళ్ల కింద డార్క్ సర్కిల్స్, వెనుక అసలు రహస్యం ఇదే!



చాలామంది కళ్ల కింద నల్లటి వలయాలు రాగానే ఖరీదైన క్రీములు వాడుతూ ఉంటారు. కనురెప్పలు అదురుతూ ఉంటే ఏదో కీడు జరుగుతుందని భయపడతారు. కానీ ఇవన్నీ  శరీరంలో ఒక ముఖ్యమైన పోషకాహారం తగ్గిందని చెప్పే హెచ్చరికలు కావొచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖం పాలిపోవడం, దవడ కండరాలు బిగుసుకుపోవడం వంటి చిన్న చిన్న మార్పుల వెనుక పెద్ద ఆరోగ్య సమస్యే ఉండవచ్చు. సాధారణంగా అలసట, ఒత్తిడి లేదా ఎక్కువ కాఫీ తాగడం వల్ల కళ్లు అదురుతుంటాయి. కానీ ఇది తరచుగా జరుగుతుంటే మెగ్నీషియం లోపం కారణం కావచ్చు. మెగ్నీషియం నరాలు మరియు కండరాల మధ్య సంబంధాన్ని స్థిరంగా ఉంచుతుంది. ఇది తగ్గినప్పుడు కళ్ల చుట్టూ ఉండే చిన్న చిన్న కండరాలు స్పేమ్స్ కు గురవుతాయి.ఎంత నిద్రపోయినా కళ్ల కింద నలుపు తగ్గడం లేదంటే అది కేవలం కాస్మెటిక్ సమస్య కాదు. మెగ్నీషియం లోపం వల్ల నిద్ర సరిగ్గా పట్టదు, దీనివల్ల కళ్ల కింద చర్మం పల్చబడి రక్తనాళాలు బయటకు కనిపిస్తాయి. ఫలితంగా డార్క్ సర్కిల్స్ ఏర్పడతాయి. కేవలం క్రీములు రాస్తే ఇది తగ్గదు, ఆహారంలో మార్పులు చేసుకోవాల్సిందే. ఉదయాన్నే నిద్రలేవగానే ముఖం, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తున్నాయా? అయితే శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ తప్పిందని అర్థం. మెగ్నీషియం వాపును తగ్గిస్తుంది. ఇది లోపించినప్పుడు ముఖం ఉబ్బుగా, చర్మం పొడిగా మరియు నిర్జీవంగా కనిపిస్తుంది. అలాగే దవడ కండరాలు బిగుసుకుపోవడం, పెదవుల దగ్గర అదురు రావడం వంటివి కూడా దీని లక్షణాలే.డెర్మటాలజీ నిపుణులు చెబుతున్న ప్రకారం.. మెగ్నీషియం, నిద్ర, జీర్ణక్రియ కలిస్తేనే అందమైన చర్మం సాధ్యం. మెగ్నీషియం వల్ల గాఢ నిద్ర పడుతుంది, ఆ సమయంలోనే చర్మం తనను తాను బాగు చేసుకుని కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది లోపిస్తే చర్మం త్వరగా ముడతలు పడటం, మొటిమలు రావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. మెగ్నీషియం లోపాన్ని అధిగమించడానికి మన భారతీయ ఆహారంలో లభించే పాలకూర, గుమ్మడి గింజలు, బాదం, అరటిపండ్లు, తృణధాన్యాలు మరియు పప్పు దినుసులను డైట్‌లో చేర్చుకోవాలి. సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్ సలహాతో మెగ్నీషియం గ్లైసినేట్ వంటి సప్లిమెంట్లు వాడవచ్చు. మెగ్నీషియం లోపం అనేది నిశ్శబ్దంగా వచ్చే సమస్య.  ముఖం ఇచ్చే ఈ చిన్న చిన్న సంకేతాలను గమనించడం ద్వారా పెద్ద ఆరోగ్య సమస్యలను ముందే నివారించవచ్చు.

# నల్ల మిరియాలు.. ఔషధ గుణాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు!



నల్లగా ఉన్నాయి కదా అని తీసిపారేకయండి. వీటి ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఇందులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. వీటిని ప్రతి రోజు తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.  ఈ రోజుల్లో బరువు తగ్గడం అనేది ప్రతి ఒక్కరికీ ఒక ప్రధాన కోరికగా మారింది. చాలా మంది గంటల తరబడి వ్యాయామం చేస్తారు. కఠినమైన ఆహారాలను పాటిస్తారు. కానీ ఇప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నారు. అటువంటి పరిస్థితిలో  వంటగదిలో ఉండే నల్ల మిరియాలు వంటి చిన్న మసాలా దినుసును సరిగ్గా ఉపయోగించడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుందని కు తెలిస్తే ఆశ్చర్యపోతారు. నల్ల మిరియాలు ఆహారాన్ని కారంగా మార్చడమే కాకుండా, శరీర కొవ్వును కాల్చే సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి. ఇందులో ఉండే పైపెరిన్ అనే సమ్మేళనం జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉబ్బరాన్ని నివారిస్తుంది. శరీరం థర్మోజెనిక్ కార్యకలాపాలను పెంచుతుంది. నిర్విషీకరణలో సహాయపడుతుంది. అందువల్ల ప్రతిరోజూ సరైన మొత్తంలో నల్ల మిరియాలను తీసుకోవడం వల్ల  బరువు తగ్గించే ప్రయాణం సులభం, వేగంగా ఉంటుంది. ఇది థర్మోజెనిక్ కార్యకలాపాలను పెంచుతుంది. ఇది కేలరీలను వేగంగా బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది ఆహారం బాగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఉబ్బరం నివారిస్తుంది.

# మానసిక ఒత్తిడితో మలబద్ధకం సమస్య వస్తుందా?

నేటి కాలంలో తెలియకుండానే మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. ముఖ్యంగా ఒత్తిడి జీర్ణ సమస్యలకు హాని కలిగిస్తుందని కు తెలుసా? అవును.. గట్ ఆరోగ్యానికి, మెదడుకు ఒకదానితో ఒకటి అనుసంధానం ఉంటుందట. అందుకే వాటిని 'గట్-బ్రెయిన్ యాక్సిస్' అని పిలుస్తారు. రెండో మార్గం కమ్యూనికేషన్ వ్యవస్థ. ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరూ తీవ్ర ఒత్తిడితో చిత్తవుతున్నారు. ఇది తెలియకుండానే మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. ముఖ్యంగా ఒత్తిడి జీర్ణ సమస్యలకు హాని కలిగిస్తుందని కు తెలుసా? అవును.. గట్ ఆరోగ్యానికి, మెదడుకు ఒకదానితో ఒకటి అనుసంధానం ఉంటుందట. అందుకే వాటిని 'గట్-బ్రెయిన్ యాక్సిస్' అని పిలుస్తారు. రెండో మార్గం కమ్యూనికేషన్ వ్యవస్థ. నరాలు, హార్మోన్లు, పేగు మైక్రోబయోటా ఈ సంబంధాన్ని నిర్వహిస్తాయి. ఈ గట్-బ్రెయిన్ యాక్సిస్ వ్యవస్థ కారణంగా ఒత్తిడి జీర్ణవ్యవస్థను ప్రత్యక్షంగా, తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇది మలబద్ధకం, విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది. ఐఓఆ హాస్పిటల్‌లోని మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ శెట్టి దీని గురించి మరింత సమాచారాన్ని అందించారు. ఒత్తిడి సమయంలో నాడీ వ్యవస్థ అధిక చురుకుదనం వల్ల ప్రేగు కదలికలు మందగిస్తుంది. దీని వల్ల మలబద్ధకం వస్తుంది. దీనితో పాటు ఒత్తిడి హార్మోన్ల ఉత్పత్తి పెరగడం, పేగు పారగమ్యత పెరగడం, గట్ మైక్రోబయోటాలో మార్పులు సంభవిస్తాయి. ఇవన్నీ మలబద్ధకానికి దోహదం చేస్తాయి. ఒత్తిడి సమయంలో తినే విధానాలు కూడా మారుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ స్వీట్లు తినడం, ఎక్కువ కెఫిన్ తీసుకోవడం, ఎక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తినకపోవడం ఇవన్నీ జీర్ణక్రియను ప్రభావితం చేస్తాయి. ఇది ఒక విష చక్రం మాదిరి పని చేస్తుంది. ఇక్కడ ఒత్తిడి మలబద్ధకానికి కారణమవుతుంది. మలబద్ధకం ఒత్తిడిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడం చాలా ముఖ్యం. ఇది మానసిక, శరీరక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తినాలి. మొలకలు తినడం, తగినంత నీళ్లు తాగడం చేయాలి. రోజువారీ వ్యాయామం, తగినంత శారీరక శ్రమ అవసరం. మలవిసర్జన సంకేతాలను విస్మరించవద్దు. శరీరాన్ని శుభ్రంగా ఉంచడానికి ఇది అవసరమని గుర్తుంచుకోండి. మలబద్ధకం సమస్య సాధారణ పద్ధతుల ద్వారా పరిష్కరించబడకపోతే, సమస్య చాలా కాలం పాటు కొనసాగితే బరువు తగ్గడం, హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే, మలంలో రక్తం కనిపిస్తే, కుటుంబంలో ఎవరికైనా పెద్దప్రేగు క్యాన్సర్ చరిత్ర ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు.



# స్ఫూర్తిగా నిలవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మర్రిమడ్ల ఈఎంఆర్ఎస్ లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన**

**రాజన్న సిరిసిల్ల :** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతి లోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం




చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజనం తయారీ పరిశీలన**

విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తయారీని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర పదార్థాల నాణ్యతా, గడువు తేదీని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, పీఆర్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్‌కి సవాల్ విసిరిన ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్ :** గజ్వేల్ లో ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గం,బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి మీడియ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవడం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ ప్రజలు మళ్ళీ కేసీఆర్ కె జై కొట్టడం సంతోషంగా ఉందని అన్నారు తెలంగాణ లో మళ్లీ బీఆర్ ఎస్ జెండా ఎగురవేస్తాం. రానున్న రోజుల్లో తెలంగాణ కి మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రి గా గెలుపొంచుకుంటామని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నర సంవత్సరాలు. గడుస్తున్నా. 6.గ్యారంటీలను. అమలు చేయకుండా. పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తు వస్తుంది విమర్శించారు. కాంగ్రె పార్టీ నాయకులు డబ్బులతో



ఓట్లు కొనే ప్రయత్నం చేశారు గుండా ఇజనీ దుర్వినియోగం చేశారు పోలీస్ లను అడ్డుపెట్టుకొని తమాషాలు చేశారు కానీ ప్రజల తీర్పు కెసిఆర్ వైపు చూపించారు రానున్న రోజుల్లో 9.మండలాల్లో కూడా ఓఖుఅ జిఖుఅ లు కూడా బీఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం.

**రఘునందన్ కి సవాల్ విసిరిన ప్రతాప్ రెడ్డి**

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిసిన బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులను. కొట్టి రూపాయలకు సంతలో పశువులను అమ్మినట్టు. బీజేపీ కౌన్సిలర్లను అమ్ముకున్నా రఘునందన్ కాంగ్రెస్ బీజేపీ పార్టీలు ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండాలి తూప్రాన్ మున్సిపాలిటీ లో ముగ్గురు బీఆర్ ఎస్ కౌన్సిలర్లను.రూ.3 కోట్ల రూపాయలకు ముగ్గురిని కొన్న కాంగ్రెస్ నాయకుడని ప్రజలు ఓట్లు వేసి. ప్రజలు తీర్పునిస్తే నువ్వు. ప్రజలను మోసం చేసే అమ్ముకుంటావా అని ప్రశ్నించారు. రఘునందన్ నేను ఎక్కడైనా చర్చకు సిద్ధం. నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరారు. మా గజ్వేల్ లో కోటమైసమ్మ తల్లి గుడి ఉంది నీకు దమ్ముంటే అక్కడికి వచ్చి ప్రమాణం చేయ్ నీకు డబ్బులు ముట్టలేదని.నీకు డబ్బులు ముట్టాయి అని మేముకూడా ప్రమాణం చేస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న నిన్ను.ప్రజలు శిక్షిస్తారని వచ్చే రోజులలో ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ కి అడ్రస్ లేకుండా చేస్తామని ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.

## హంగ్ అసెంబ్లీలో విచిత్రపొత్తులు

# స్థానిక అవసరాలు ప్రధానం

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత విచిత్రమైన , ఆసక్తికరమైన సమీకరణాలకు తెరలేపాయి. సిద్ధాంతపరంగా బద్ధశత్రువులుగా కనిపించే పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారం కోసం చేతులు కలపడం 'అవకాశవాద రాజకీయం'గా కనిపిస్తున్నా, దీని వెనుక లోతైన వ్యూహాలు దాగి ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల కంటే స్థానిక గెలుపు గుర్రాలే కీలకం కావడంతో చాలా చోట్ల అనూహ్య పొత్తులు కనిపించాయి. బీజేపీ–కాంగ్రెస్, బీఆర్ఎస్–బీజేపీ వంటి అసంభవమైన కలయికలు కొన్ని మున్సిపాలిటీల్లో అధికార పీఠాలను కైవసం చేసుకున్నాయి. నిజామాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్–మజ్లిస్ జతకట్టడం గమనార్హం. రాష్ట్ర స్థాయిలో నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా, స్థానిక కౌన్సిలర్లు మాత్రం తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీల మధ్య ఉన్న గీతలను చెరిపివేశారు.బీఆర్ఎస్ నేత హరీష్ రావు వంటి వారు ఇతర పార్టీల అనైతిక పొత్తులపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో నాయకత్వం వ్యక్తిగత ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుంది. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నాటికి ఈ సమీకరణాలు మారిపోయి, మళ్ళీ ఆయా పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రాజకీయాలు నడుస్తాయి. అయితే ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీల మధ్య ఉన్న రాజకీయ అంటరానితనం పోయిందని స్పష్టం చేశాయి.ఈ ఎన్నికల తర్వాత అత్యంత ఆసక్తికరమైన చర్చ బీజేపీ – బీఆర్ఎస్ పొత్తు గురించి మొదలైంది. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ రెండు పార్టీలు కలవడం ద్వారా ఓటు బ్యాంక్ ఏకీకరణ జరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ఓట్ షేర్ కలిపితే



అది అధికార పార్టీ కంటే ఎక్కువగా ఉండటమే ఈ చర్చకు ప్రధాన కారణం.

కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి ఈ రహస్య లేదా బహిరంగ పొత్తు మున్సిపల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో, బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కలిపితే బలమైన శక్తిగా ఎదగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఒంటరిగా ఎదుర్కోవడం కంటే, ఉమ్మడి శత్రువును ఓడించడానికి రెండు పార్టీలు చేతులు కలపడం వ్యూహాత్మకంగా లాభిస్తుంది. అయితే, ఈ పొత్తు వల్ల ఇరు పార్టీల సిద్ధాంతాలకు తూట్లు పొడిచినట్లవుతుందనే భయం కూడా నాయకత్వాల్లో ఉంది. మైనారిటీ ఓట్లు కోల్పోతామనే భయం బీఆర్ఎస్‌కు ఉంటే, హిందుత్వ ఓటు బ్యాంకులో చీలిక వస్తుందేమోనన్న ఆందోళన బీజేపీలో ఉంది.రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు పొత్తుల గురించి ఆలోచన చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే, తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టతరమని ఈ మున్సిపల్ ఫలితాలు నిరూపించాయి. రాష్ట్ర స్థాయి రాజకీయం ఎప్పుడూ అధికారం చుట్టూనే తిరుగుతుంది కాబట్టి, భవిష్యత్తులో బీజేపీ–బీఆర్ఎస్ కలిసి పనిచేయడం అనేది అసాధ్యమేమీ కాదు. అయితే అది బహిరంగ పొత్తుగా ఉంటుందా లేదా లోపాయికారి ఒప్పందంగా ఉంటుందా అనేది కాలమే నిర్ణయించాలి.

# 39వేల డ్రోన్ల రిజిస్ట్రేషన్లు...



**హైదరాబాద్ :** భారతదేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా రిజిస్టర్ అయిన డ్రోన్ల సంఖ్య 38,500 మార్కును దాటింది. అదే సమయంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ధృవీకరణ పొందిన రిమోట్ పైలట్ల సంఖ్య 39,890కి చేరినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేశాయి.దేశంలో డ్రోన్ల వినియోగం పెరగడానికి తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షణా సంస్థలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థ అభివృద్ధి చెందడమే కారణమని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డ్రోన్ల ఆపరేటింగ్, నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు 240కి పైగా శిక్షణా సంస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో ఈ రంగం కేవలం పైలట్ ప్రాజెక్టుల నుంచి ప్రధాన స్రవంతిలోకి మారింది.వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో ఇప్పుడు డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా, 'స్వామిత్వ' పథకం కింద దేశంలోని 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేశారు. దీని ద్వారా 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను సిద్ధం చేశారు.మహిళా సాధికారతకు కూడా డ్రోన్ టెక్నాలజీ ఊతమిస్తోంది. 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద 500కు పైగా డ్రోన్లతో సహా, మొత్తం 1,094 డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) పంపిణీ చేశారు. భవిష్యత్తులో దేశీయ తయారీ, పైలట్లకు నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ మద్దతుతో మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన వివరించింది

## వృద్ధులకు భోజనం పెడుతున్న ప్రవీణ్ దంపతులు

**దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం లేదు**

**సత్తెనపల్లి :** దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నం పెట్టడం అంటే ప్రాణం నిలబెట్టడమేనని,వృద్ధుల ఆకలి తీర్చే ప్రయత్నంలో ప్రతివారు భాగస్వాములు కావాలని జన చైతన్య సమితి ప్రతినిధి కొరబండి ప్రవీణ్ అన్నారు. బాపట్లలోని రోమన్ క్యాథలిక్ మిషన్ దేవాలయ విచారణ గురువులు ఫాదర్ పెట్ల మరియ దాసు జన్మదినం సందర్భంగా పెద్దకూరపాడు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియదాసు కుటుంబీకుల సహకారంతో మంగళవారం సత్తెనపల్లిలోని ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయంలో అన్నదానాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలను కుటుంబ సభ్యులు తెలుసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరు వృద్ధాప్య దశకు చేరుకుంటారని అన్నారు.ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ముందుగా ఫాదర్ మరియదాసు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**తిరుపతి :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది.హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పరస్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు.

## ఔట్ డోర్ మీడియాపై ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

**తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా హోర్డింగ్లకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఔట్ డోర్ మీడియా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల వైఖరిని కనబరచడం, మరియు జీవో నంబర్ 68ని పునరాలోచించడాని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం స్వాగతించింది ఔట్ డోర్ ప్రకటనల పరిశ్రమపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఆధారపడిన వేలాది కుటుంబాలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా ఉన్న జీవో నంబర్ 68ని పునరాలోచించడానికి మరియు సమీక్షించడానికి గౌరవ ముఖ్యమంత్రి సంకల్పాన్ని అసోసియేషన్ స్వాగతిస్తోంది. ఈ ప్రభుత్వ ఉత్తర్వును తిరిగి పరిశీలించాలనే నిర్ణయం సమతుల్య అభివృద్ధి, న్యాయమైన నియంత్రణ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి రక్షణకు ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది.ఔట్ డోర్ మీడియా కేవలం ప్రకటనల వేదిక కాదు ఇది పట్టణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సహకారి, చిన్న మరియు మధ్యతరహా వ్యవస్థాపకులు, ప్రింటింగ్ యూనిట్లు, ఫ్యాబ్రికేషన్ కార్మికులు, రోజువారీ వేతన కార్మికులు మరియు అనేక సేవా రంగాలకు మద్దతు ఇస్తుంది. ఉ.ా. 68 యొక్క నిర్మాణాత్మక పునఃపరిశీలన స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, సమ్మతిని ప్రోత్సహించడానికి మరియు జీవనోపాధికి అంతరాయం కలిగించకుండా క్రమబద్ధమైన నియంత్రణను నిర్ధారించడంలో సహాయపడుతుందని పేర్కొంది..తెలంగాణ ప్రభుత్వానికి ఔట్ డోర్ మీడియా ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన మరియు చేరువయ్యే భాగస్వామిగా నిలుస్తుంది. సంక్షేమ పథకాలు, ప్రజారోగ్య ప్రచారాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు అత్యవసర ప్రకటనల గురించి అవగాహన కల్పించడం నుండి, రాష్ట్రవ్యాప్తంగా మా హోర్డింగ్ల ప్రకటనల ప్రచారాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సందేశాలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడంలో మా పరిశ్రమ నిరంతరం మద్దతును అందించింది.అదే సమయంలో, పెండింగ్లో ఉన్న ప్రకటన పన్నులు మరియు బకాయిల వసూలు కోసం ఒక నిర్మాణాత్మక యంత్రాంగాన్ని సులభతరం చేయాలని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ప్రభుత్వ అధికారులను అభ్యర్థిస్తోంది. పారదర్శకమైన చట్టన్ని ఏర్పాటు చేస్తే, చట్టబద్ధమైన బకాయిలను క్లియర్ చేయడంలో మా సభ్యులు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మరియు చట్టబద్ధమైన కార్యకలాపాలను అనుమతించడం వల్ల ఉపాధిని రక్షించడమే కాకుండా రాష్ట్ర ఖజానాకు ఆదాయ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో, చట్టబద్ధమైన పాలన మరియు పట్టణ క్రమశిక్షణను నిర్ధారిస్తూనే పరిశ్రమ–స్నేహపూర్వక విధానాలను తెలంగాణ ప్రోత్సహిస్తూనే ఉంటుందని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. భాగస్వామ్యం మరియు అభివృద్ధి యొక్క నిజమైన స్ఫూర్తితో సవరించిన మార్గదర్శకాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వంతో పూర్తి సహకారాన్ని అసోసియేషన్ హామీ ఇస్తున్నట్లు తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది.చర్చలు మరియు పరస్పర అవగాహన ద్వారా, ఔట్ డోర్ మీడియా కోసం స్థిరమైన మరియు వృద్ధి–ఆధారిత విధాన చట్రాన్ని త్వరలో సాధించవచ్చని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది .

## హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలి

**అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు, అవసరమైన చోట పిపిపి విధానంలో స్కైవాక్ లు నిర్మించాలని అన్నారు. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై, సిఎస్, సిఎంవో సెక్రటరీ, హెచ్ఎండిఎ కమిషనర్ తో సిఎం సమీక్షించారు. జిహెచ్ఎంసి విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని అన్నారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని, నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హైదరాబాద్ లో త్వరలో ప్రతి జోన్ లో పర్యటిస్తానని తెలియజేశారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులను సస్పెండ్ చేస్తామని, కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్ లో ఉండాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ."హస్తం" హవ దాదాపు 90% మున్సిపాలిటిలపై ఎగిరిన మూడు రంగుల జెండా.రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన.మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివవసేన రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## బిజినెస్

### భారత్‌లో కొత్త కార్యాలయం ప్రారంభించిన ఆంథ్రోపిక్




భారత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ప్రపంచ స్థాయిలో ప్రభావం చూపుతూ దేశంలోనే తొలిసారి అంతర్జాతీయ ఏఐ సదస్సు 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గ్లోబల్ ఏఐ కంపెనీ ఆంథ్రోపిక్ బెంగళూరులో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. అత్యాధునిక టెక్నాలజీ కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించే క్రమంలో ఆంథ్రోపిక్ ఈ నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని కార్యాలయం టోక్యో తర్వాత ఆసియా–పసిఫిక్‌లో రెండో కార్యాలయమని చెబుతోంది. భారత మార్కెట్ ఆంథ్రోపిక్‌కు రెండో అత్యధిక యాక్టివ్ యూజర్లు ఉన్న ప్రాంతం. కొత్త కార్యాలయం ద్వారా కంపెనీ దేశీయంగా విద్య, వ్యవసాయం, డిజిటల్ సేవలతో పాటు వివిధ రంగాల్లో కార్యకలాపాలను పెంచాలని భావిస్తోంది. భారత మార్కెట్లో సురక్షితమైన, విశ్వాసంతో కూడిన ఏఐ సొల్యూషన్స్ అందించేందుకు పనిచేస్తాం. ముఖ్యంగా బాధ్యతాయుత ఏఐ అభివృద్ధి, వినియోగంపైనే తమ దృష్టి ఉంటుందని, ఏఐ ఉత్పాదకతను పెంచే సాధనంగా మాత్రమే కాకుండా సమాజానికి మేలు చేసేలా ఉపయోగించాలని ఆంథ్రోపిక్ పేర్కొంది.

### 2035కు రూ.215 లక్షల కోట్ల రిటెయిల్ విపణి



మన దేశ భారత రిటెయిల్ రంగ విపణి పరిమాణం 2035 నాటికి రూ.210–215 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని ఓ నివేదిక తెలిపింది. 2025లోని రూ.90– 95 లక్షల కోట్ల స్థాయితో పోలిస్తే, ఈ విలువ రెట్టింపు కంటే ఎక్కువ. దిగ్గజ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలకు మించి భారత్ రాణిస్తుండటం, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశలో సాగుతుండటం ఇందుకు కారణమవుతుందని ఆ నివేదిక వివరించింది. 'రిటెయిల్ లీడర్‌షిప్ సదస్సు- 2026'లో బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపు (బీసీజీ), రిటెయిలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (రాయ్) సంయుక్తంగా ఈ నివేదికను విడుదల చేశాయి. మలివిడత వృద్ధి పథంలో భారత రిటెయిల్ రంగం సాగుతోందని నివేదిక తెలిపింది. క్రమశిక్షణతో వ్యూహాల అమలుపై దృష్టి సారించే కంపెనీలు విజయం సాధిస్తాయని, కృత్రిమ మేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడమూ ముఖ్యమేనని పేర్కొంది. వినియోగదారులతో సత్సంబంధాలు, కార్యకలాపాల విధానాలు, నైపుణ్యం లాంటి విభాగాల్లో వ్యవస్థాగత మార్పులకు ప్రాధాన్యమిచ్చే రిటెయిల్ సంస్థలు.. అత్యధిక మార్కెట్ వాటా సొంతం చేసుకోగలిగే స్థితిలో ఉంటాయని వివరించింది.

# ఎప్‌స్టీన్ ఫైల్స్ ఎఫెక్ట్.. హయత్ హోటల్స్ చైర్మన్ థామస్ ప్రిట్జ్కర్ రాజీనామా




ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలామంది ప్రముఖుల పేర్లు ఇందులో బహిర్గతమయ్యాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హయత్ హోటల్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, బిలియనీర్ థామస్ ప్రిట్జ్కర్ పేరుకు కూడా బయటకు వచ్చింది. దీంతో ఆయన తన పదవికి, బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో తనకు ఉన్న సంబంధాలపై వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా జెఫ్రీ ఎప్‌స్టీన్ అతడి గర్ల్‌ఫ్రెండ్ గిస్లైన్ మాక్స్‌వెల్‌తో పరిచయాలు పెంచుకుని తాను తప్పు చేశానని థామస్ ప్రిట్జ్కర్ అంగీకరించారు. 2008లో జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక నేరస్థుడిగా నిర్ధారణ అయిన తర్వాత కూడా అతడితో ప్రిట్జ్కర్ ఈ–మెయిల్ ద్వారా సంభాషణలు జరిపినట్లుగా ఇటీవల బయటపడిన 'ఎప్‌స్టీన్ ఫైల్స్'లో వెల్లడైంది. కాగా, జెఫ్రీ ఎప్‌స్టీన్ బాధితురాలైన వర్జీనియా గిఫ్రే 2016లో ఇచ్చిన ఒక డిపాజిషన్‌లో ప్రిట్జ్కర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎప్‌స్టీన్ తనను ప్రిట్జ్కర్ వద్దకు పంపించాడని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ లైంగిక వేధింపుల ఆరోపణలను ప్రిట్జ్కర్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూనే ఉన్నారు. రాజీనామా సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఫ్రీ ఎప్‌స్టీన్, మాక్స్‌వెల్ వల్ల బాధితులకు జరిగిన అన్యాయానికి తాను ఎంతగానో విచారిస్తున్నానని అన్నారు. వారితో సంబంధాలు కొనసాగించినందుకు ఎటువంటి సాకులు చెప్పనని పేర్కొన్నారు. హయత్ హోటల్స్ ప్రయోజనాల దృష్ట్యా తాను అన్ని బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని థామస్ ప్రిట్జ్కర్ స్పష్టం చేశారు.

### మూడో నెలలోనూ పెరిగిన టోకు ధరలు



దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) వరుసగా మూడో నెలలోనూ పెరిగింది. కేంద్ర పరిశ్రమల శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జనవరి నెలలో టోకు ద్రవ్యోల్బణం 1.81 శాతానికి చేరింది. ప్రధానంగా ఆహార పదార్థాలు, ఆహారేతర వస్తువులు, తయారీ రంగ ఉత్పత్తుల ధరలు పెరగడమే ఇందుకు కారణమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇంతక్రితం డిసెంబర్‌లో డబ్ల్యూపీఐ 0.83 శాతంగా ఉంది. డిసెంబర్‌లో మైనస్ 0.43 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం.. జనవరిలో ఒక్కసారిగా 1.55 శాతానికి ఎగబాకింది. ముఖ్యంగా కూరగాయల ధరలు ఎగిసిపడ్డాయి. డిసెంబర్‌లో మైనస్ 3.50 శాతంగా ఉన్న కూరగాయల ధరలు అమాంతం జనవరిలో 6.78 శాతం ప్రియమయ్యాయి. ప్రాథమిక లోహాలు, వస్త్రాలు, ఇతర తయారీ ఉత్పత్తుల ధరలు పెరగడంతో ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 1.82 శాతం నుంచి 2.86 శాతానికి పెరిగింది. అహారేతర వస్తువుల ద్రవ్యోల్బణం జనవరిలో అత్యధికంగా 7.58 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం నెలలో ఇది కేవలం 2.95 శాతంగా ఉండటం విశేషం. కాగా.. ఇంధనం, విద్యుత్ రంగం సూచీ మాత్రం డిసెంబర్‌లో మైనస్ 2.31 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం జనవరిలో మరింత తగ్గి మైనస్ 4.01 శాతానికి చేరాయి. గత వారం విడుదలైన గణాంకాల ప్రకారం రిటైల్ ద్రవ్యోల్బణం కూడా జనవరిలో స్వల్పంగా పెరిగి 2.75 శాతానికి చేరింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆధారంగానే వడ్డీ రేట్లను నిర్ణయిస్తుంది. ప్రస్తుతం ధరలు నెమ్మదిగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల ప్రారంభంలో జరిగిన సమీక్షలో ఆర్బీఐ కీలక వడ్డీ రేట్లను 5.25 శాతం వద్ద యథాతథంగా కొనసాగించింది. ముందుముందు ఆహార పదార్థాల ధరలు మరింత పెరిగితే.. ఆర్బీఐ తన పరపతి విధానంలో కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

### 'ఎక్స్' సేవల్లో భారీ అంతరాయం..




ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్) సేవలు సాయంత్రం ప్రపంచవ్యాప్తంగా స్తంభించింది. భారత్‌తో పాటు అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో వేలాది మంది వినియోగదారులు తీవ్ర సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. యాప్, వెబ్‌సైట్.. రెండింటిలోనూ ఈ అంతరాయం కలగడంతో యూజర్లు గందరగోళానికి గురయ్యారు. ప్రముఖ వెబ్‌సైట్ 'డౌన్‌డెటెక్టర్' గణాంకాల ప్రకారం.. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6:40 గంటల సమయంలో ఈ సమస్య మొదలైంది. కేవలం కొద్ది నిమిషాల్లోనే 25,000కు పైగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్లాట్‌ఫామ్‌ను యాక్సెస్ చేయడంలోనూ, కొత్త పోస్టులను లోడ్ చేయడంలోనూ సమస్యలు తలెత్తుతున్నట్లు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. మరికొందరు లాగిన్ క్రెడెన్షియల్స్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. అంతరాయానికి గల ఖచ్చితమైన కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. సాంకేతిక సమస్యపై 'ఎక్స్' సంస్థ ప్రతినిధుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఒకేసారి ఈ సమస్య తలెత్తడం చూస్తుంటే, ఇది కేంద్రీకృత సర్వర్ సమస్య అయి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నట్లు జాతీయ మీడియా చెబుతోంది. 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌కు అంతరాయం కలగడం ఇదే మొదటిసారి కాదు. గత మార్చి 2025 లో కూడా ఇలాగే భారీ స్థాయిలో సేవలు నిలిచిపోయాయి. గతేడాది 2024 నవంబర్‌లో క్లౌడ్‌ఫ్లేర్ సర్వీసుల్లో తలెత్తిన సమస్య వల్ల 'ఎక్స్' సహా పలు వెబ్‌సైట్లు మొరాయించాయి. ప్రస్తుతం సేవలు నెమ్మదిగా పునరుద్ధరించబడిన్నట్లు జాతీయ మీడియా సమాచారం అందుతోంది.

# అతడిపై వేటు!.. భారత తుదిజట్టు ఇదే!

టీ20 ప్రపంచకప్–2026 టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ టీమిండియా హ్యాట్రిక్ విజయాలతో జోరు మీద ఉంది. గ్రూప్–ఎ నుంచి అమెరికా, నమీబియా వంటి పసికూనలపై గెలుపొందిన భారత్.. చివరగా దాయాది పాకిస్తాన్‌ను మట్టికరిపించిది. 'చిరకాల ప్రత్యర్థి'ని 61 పరుగుల తేడాతో చిత్తు చేసి.. లీగ్ దశలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్–8కు అర్హత సాధించింది. ఇక గ్రూప్–ఎలో భాగంగా నామమాత్రపు మ్యాచ్‌లో టీమిండియా బుధవారం రాత్రి (ఫిబ్రవరి 18) మరో పసికూన నెదర్లాండ్స్‌తో తలపడనుంది. ఇందుకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక.

అభిషేక్ శర్మ డకౌట్ అయినా..

కాగా ఇప్పటికే సూపర్–8కు చేరిన తరుణంలో నెదర్లాండ్స్‌తో ఆడే తుదిజట్టులో భారత్ మార్పులు చేసే అవకాశం ఉంది. ఓపెనర్‌గా అభిషేక్ శర్మ (0,0) రెండు మ్యాచ్‌లు ఆడి డకౌట్ అయినా.. అతడిని కొనసాగించడం ఖాయమే. దీంతో మరోసారి సంజూ శాంసన్‌కు మొండిచేయి తప్పదు. ఇక ఇప్పటికే ఓపెనర్‌గా ఇరగదీస్తూ.. పాక్‌పై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఇషాన్ కిషన్ స్థానానికి ఢోకా లేదు. సూర్యకుమార్ కెప్టెన్సీలోని ఈ జట్టులో తిలక్ వర్మ, శివం దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి కొనసాగటం లాంఛనమే.

**బుమ్రాకు రెస్ట్.. అతడిపై వేటు**




అయితే, పాక్‌తో మ్యాచ్ ఆడిన ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు నెదర్లాండ్స్ మ్యాచ్ నుంచి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే అతడి స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ రావడం పక్కా. అదే విధంగా.. కుల్దీప్ యాదవ్‌ను తప్పించి.. అతడి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులో ఆడించే యోచనలో మేనేజ్‌మెంట్ ఉన్నట్లు సమాచారం. కాగా టీ20 వరల్డ్‌కప్ టోర్నీకి ముందు గాయపడిన వాషీ.. నమీబియాతో మ్యాచ్ నుంచి అందుబాటులోకి వచ్చాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించినప్పటికీ అతడి విషయంలో మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోలేదు. అయితే, నెదర్లాండ్స్‌తో నామమాత్రపు మ్యాచ్‌లో ఆడించి తదుపరి మ్యాచ్‌లకు అతడిని సన్నద్ధం చేయనున్నట్లు సమాచారం.

**నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌కు భారత తుదిజట్టు (అంచనా)**

ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివం దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్.

## సెమీస్‌లో భారత్, పాక్



బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న ఏసీసీ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరాయి. ఇవాళ (ఫిబ్రవరి 17) జరిగిన మ్యాచ్‌ల్లో భారత–ఏ జట్టు నేపాల్‌పై.. పాకిస్తాన్–ఏ జట్టు యూఏఈపై ఘన విజయాలు సాధించి, ఫైనల్ ఫోర్‌లోకి ప్రవేశించాయి. సెమీస్‌లో భారత్, పాక్ ఎదుర్కోబోయే ప్రత్యర్థులు ఎవరో రేపు జరుగబోయే బంగ్లాదేశ్–ఏ, మలేషియా.. శ్రీలంక–ఏ, థాయ్‌లాండ్ మ్యాచ్‌లతో తెలుస్తుంది. ఈ టోర్నీలో భారత్, పాక్ ఒకే గ్రూప్‌లో (ఏ) ఉన్నాయి. ఈ గ్రూప్ నుంచి భారత్, పాక్ మొదటి రెండు స్థానాల్లో నిలిచి సెమీస్‌కు అర్హత సాధించాయి. ఈ గ్రూప్‌లో యూఏఈ.. భారత్, పాక్‌కు గట్టి పోటీనిచ్చింది. ఆ జట్టు కూడా భారత్, పాక్‌తో సమానంగా మూడింట రెండు మ్యాచ్‌లు గెలిచింది. ఇవాల్టి మ్యాచ్‌లో పాక్ చేతిలో ఓటమితో యూఏఈ టోర్నీ నుంచి నిష్క్రమించింది. గ్రూప్–ఏలో మరో జట్టు నేపాల్, ఆడిన 3 మ్యాచ్‌ల్లో పరాజయాలు ఎదుర్కొని ఖాతా తెరవకుండానే టోర్నీ నుంచి వైదొలిగింది. గ్రూప్–బిలో బంగ్లాదేశ్–ఏ సెమీస్ బెర్త్ ఇదివరకే ఖరారైనప్పటికీ.. సెమీస్‌లో వారు ఎదుర్కోబోయే ప్రత్యర్థి ఎవరో మలేషియా మ్యాచ్ ఫలితంతో తెలుస్తుంది. ఎందుకంటే గ్రూప్–బిలో ఆ జట్టు స్థానాన్ని (1,2) మలేషియా మ్యాచ్ ఫలితం డిసైడ్ చేస్తుంది. గ్రూప్–బిలో మరో సెమీస్ బెర్త్ కోసం శ్రీలంక–ఏ, థాయ్‌లాండ్ పోటీపడుతున్నాయి. ఇరు జట్ల మధ్య రేపటి మ్యాచ్‌లో ఏ జట్టు గెలిస్తే, ఆ జట్టుకే సెమీస్ బెర్త్ దక్కుతుంది. ప్రస్తుతం శ్రీలంక–ఏ, థాయ్‌లాండ్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో చెరో మ్యాచ్ గెలిచి బంగ్లాదేశ్–ఏ తర్వాత రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ గ్రూప్‌లో మలేషియా ఆడిన 2 మ్యాచ్‌ల్లో ఓడి నాలుగో స్థానంలో ఉంది. ఫిబ్రవరి 20న జరిగే వేర్వేరు సెమీఫైనల్స్‌లో భారత్, పాక్ పోటీపడతాయి. సెమీస్‌లో ఈ రెండు జట్లు గెలిస్తే.. ఫైనల్లో ఎదురెదురుపడతాయి. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 22న జరుగనుంది. నేపాల్ మ్యాచ్‌లో భారత బౌలర్లు చెలరేగిపోయారు. తనూజా కన్వర్ 4, మిన్నూ మణి 3, కెప్టెన్ రాధా యాదవ్ 2 వికెట్లతో సత్తా చాటడంతో నేపాల్ 18 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. నేపాల్ ఇన్నింగ్స్‌లో సమ్జానా ఖడ్కా (22) టాప్ స్కోరర్‌గా నిలిచింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని భారత్ 7.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. వ్రిందా దినేశ్ 39 పరుగులతో అజేయంగా నిలిచి భారత్‌ను విజయతీరాలకు చేర్చింది. మరో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈని పాక్ 17.2 ఓవర్లలో 79 పరుగులకే కుప్పకూల్చింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని పాక్ 11 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది

## స్పోర్ట్స్

### ఆస్ట్రేలియా కొంపముంచిన వాన.. సూపర్ 8లో జింబాబ్వే..!




ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో సూపర్ 8పై ఆశలు పెట్టుకున్న ఆస్ట్రేలియాకు వరుణుడు బిగ్ షాకిచ్చాడు. పల్లెకెలె స్టేడియంలో కుండపోత కారణంగా ఐర్లాండ్ -- జింబాబ్వే మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్ వర్షార్పణం కావడంతో.. మాజీ ఛాంపియన్ ఆసీస్ అనూహ్యంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. రెండు మ్యాచ్లులోనూ నెగ్గి.. మ్యాచ్ రద్దుతో ఒక పాయింట్.. మొత్తంగా ఐదు పాయింట్లతో గ్రూప్ బీ నుంచి జింబాబ్వే జట్టు సూపర్ 8కు దూసుకెళ్లింది. ఐసీసీ ఈవెంట్లలో చెలరేగిపోయే ఆస్ట్రేలియా ఈసారి నాకౌట్‌కు ముందే ఇంటిదారి పట్టింది. పేస్ దళంలో అనుభవజ్ఞులైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ లేకపోవడం.. టాపార్డర్ వైఫల్యం, నిలకడలేమి.. ఆ జట్టు పాలిట శాపంగా మారాయి. జింబాబ్వే చేతిలో 23 పరుగుల తేడాతో.. శ్రీలంకపై 8 వికెట్ల తేడాతో ఓడడం మిచెల్ మార్ష్ నేతృత్వంలోని కంగారూ జట్టు నాకౌట్ అవకాశాల్ని సంక్లిష్టం మార్చాయి. మంగళవారం కొలంబోలోని పల్లెకెల్ స్టేడియంలో ఐర్లాండ్ చేతిలో జింబాబ్వే ఓడితే ఆసీస్‌కు అవకాశం ఉండేది. కానీ.. వర్షం కారణంగా ఐర్లాండ్ -- జింబాబ్వే మ్యాచ్ రద్దయ్యింది. వర్షం ఎంతకూ తగ్గకపోవడంతో టాస్ వేయకుండానే ఆటను రద్దు చేసి ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయించారు. దాంతో.. 5 పాయింట్లతో ఆఫ్రికా జట్టు ముందంజ వేయగా.. మూడింటా ఒకేఒక మ్యాచ్ గెలిచిన ఆసీస్, ఐర్లాండ్ టోర్నీ నుంచి వైదొలిగాయి. చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై ఆస్ట్రేలియా గెలుపొందినా 4 పాయింట్లతో మూడో స్థానంలో నిలుస్తుంది. కాబట్టి.. జింబాబ్వే నాకౌట్ దశకు అర్హత సాధించింది. గత సీజన్‌లో ఒమన్ చేతిలో ఓడి ప్రపంచకప్ ఆడే అవకాశం చేజార్చుకున్న ఆఫ్రికా టీమ్ ఈసారి సికిందర్ రజా నాయకత్వంలో సంచలన ప్రదర్శనతో సూపర్ 8లో అడుగుపెట్టడం విశేషం.



## నేను కేవలం కమర్షియల్ బొమ్మలా మిగిలిపోవాలని అనుకోలేదు..

టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి రెజీనా కసాండ్రా.. తన నటనతో, చురుకైన మాటలతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. అయితే, కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేయాలనే ఉద్దేశంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మకు అక్కడ చేదు అనుభవాలు ఎదురయ్యాయి. 2019లో 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసాలగా' సినిమాతో హిందీ తెరకు పరిచయమైన రెజీనా, అక్కడి ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి నిశ్శబ్ద పోరాటం చేస్తూనే ఉంది. తాజాగా.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకుంది. "నేను సౌత్ ఇండియా నుంచి వచ్చాననే కారణంతో నన్ను ఒక మూసలో బంధించారు. నిజానికి చాలామంది ఉత్తరాది వారికంటే నా హిందీ చాలా స్పష్టంగా ఉంటుంది. నేను హిందీ రాయగలను, చదవగలను, అనర్గళంగా మాట్లాడగలను. నా ప్రతి సినిమాకు నేనే సొంతంగా డబ్బింగ్ చెప్పుకుంటాను. అయినప్పటికీ, నన్ను అక్కడ ఒక పరాయి వ్యక్తిలా చూశారు" అని రెజీనా తన ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం మాటలతోనే కాకుండా, కొందరు తమ ప్రవర్తనతో కూడా తనను తక్కువ చేసి చూపిస్తూ కించపరిచేవారని, ఇది తన మనసును ఎంతో గాయపరిచిందని ఆమె వాపోయింది. ముఖ్యంగా ఉత్తరాది నటీమణులు దక్షిణాది సినిమాల్లో సులభంగా పాత్రలు దక్కించుకుంటుంటే, దక్షిణాది నటీమణులు మాత్రం హిందీలో పంజాబీ లేదా నార్త్ ఇండియన్ పాత్రలు చేయలేరనే ముద్ర వేయడం అన్యాయమని ఆమె ప్రశ్నించింది.

## నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు..



యాక్టర్ త్రిష తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నాగేంద్రన్ విజయ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ నటి త్రిష పేరును వివాదంలోకి లాగడం తీవ్ర దుమారం రేపింది. విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' పార్టీపై విమర్శలు చేసే క్రమంలో, "విజయ్ ముందుగా త్రిష ఇంటి నుంచి బయటకు వచ్చి రాజకీయాలు చేయాలి" అంటూ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై నటి త్రిష సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. "గౌరవం లేని ప్రవర్తనను ఎప్పుడూ ప్రశ్నించాలి" అని పేర్కొంటూ ఆమె ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. రాజకీయాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇంత అసభ్యంగా, ఒక మహిళా నటి వ్యక్తిగత జీవితాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును వాడుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందని త్రిష ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై రాజకీయ వర్గాల నుంచి కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. డీఎంకే ఎంపీ కనిమొళి, ఇతర మహిళా సంఘాల నేతలు నైనార్ నాగేంద్రన్ తీరును తప్పుబట్టారు. మహిళల పట్ల ఇలాంటి 'గుటర్ పాలిటిక్స్' (నీచ రాజకీయాలు) చేయడం బీజేపీ సంస్కృతికి నిదర్శనమని వారు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కూడా త్రిషకు మద్దతుగా నిలుస్తూ, నాగేంద్రన్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, బీజేపీ శ్రేణులు మాత్రం ఈ వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీలు కావాలనే వక్రీకరిస్తున్నాయని సమర్థించుకుంటున్నారు.



## హే బల్‌వంత్' లాంటి సినిమా కోసం ఎదురుచూశాను: హీరో సుహాస్

ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి', 'ఈషా' వంటి వరుస విజయాలను అందుకున్న సక్సెస్‌ఫుల్ ద్వయం బన్నీ వాస్, వంశీ నందిపాటి తాజాగా నిర్మించిన చిత్రం 'హే బల్‌వంత్'. గతంలో 'హే భగవాన్'గా ప్రకటించిన ఈ చిత్ర టైటిల్‌ను తాజాగా మార్చారు. నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై గోపీ అచ్చర దర్శకత్వంలో రూపొందిన ఈ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఫిబ్రవరి 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుహాస్ మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించి, సినిమా విశేషాలను పంచుకున్నారు.

### టైటిల్ మార్పు వెనుక కారణం

టైటిల్ మార్పు గురించి సుహాస్ స్పందిస్తూ.. 'భగవాన్' అంటే భగవంతుడు అనే అర్థం వస్తుంది. సెన్సార్ సభ్యుల సూచనల మేరకు సినిమా కాన్సెప్ట్‌ను, టైటిల్‌ను పరిగణనలోకి తీసుకుని 'హే బల్‌వంత్'గా మార్చాం. ఇందులో భాగంగా సీనియర్ నటుడు నరేష్ గారి క్యారెక్టర్ పేరును కూడా మార్చడం జరిగింది" అని తెలిపారు. సినిమాలో తన పాత్ర గురించి సుహాస్ వివరిస్తూ.. ఇందులో నేను చిన్నప్పటి నుంచి బిజినెస్ చేయాలని తపించే కుర్రాడిగా కనిపిస్తాను. తన తండ్రి చేసే బిజినెస్‌ను తను టేకాఫ్ చేయాలనుకున్నప్పుడు ఎదురైన పరిణామాలు ఏమిటి? ఆ బిజినెస్ నేపథ్యం ఏంటి? అనే అంశాలను దర్శకుడు చాలా వినోదాత్మకంగా మలిచారు. నా కెరీర్ మొదట్లో షార్ట్ ఫిలింస్‌లో చేసిన తరహా కామెడీ ఈ సినిమాలో మళ్ళీ కనిపిస్తుంది అని సుహాస్ చెప్పారు.

### వేగంగా పూర్తయిన షూటింగ్

నా కెరీర్‌లో ఓకే అయిన వెంటనే షూటింగ్ పూర్తి చేసుకుని, అతి త్వరితగతిన విడుదలకు సిద్ధమైన సినిమా ఇది. తక్కువ వర్కింగ్ డేస్‌లో పూర్తి చేసినప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. మళ్ళీ నా కెరీర్‌లో ఇంత ఫాస్ట్‌గా ఒక సినిమా జరుగుతుందా? అనిపించేంత వేగంగా ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యింది అని పేర్కొన్నారు.

### సక్సెస్ పై నమ్మకం

గత సినిమాల ఫలితాలపై స్పందిస్తూ.. విజయం కోసం ఎదురుచూడటం కొంత బాధగా అనిపించినా, వెంటనే తదుపరి సినిమాకు సిద్ధమవుతాను. వరుస సినిమాల తర్వాత కొంచెం గ్యాప్ తీసుకుని, మంచి కథ కోసం వేచి చూసి ఈ సినిమా చేశాను. వంశీ నందిపాటి గారు మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నారు. మా ఆవిడ కూడా సినిమా చూసి, 'నువ్వు చేయాల్సింది ఇలాంటి సినిమాలే' అని మెచ్చుకుంది. ఈ సినిమా నాకు తప్పకుండా విజయాన్ని అందిస్తుందనే నమ్మకం ఉంది అని ధీమా వ్యక్తం చేశారు. తమిళ చిత్రం 'మందాడి'లో తాను మెయిన్ విలన్‌గా నటిస్తున్నట్లు సుహాస్ వెల్లడించారు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' చూసి ఆ చిత్ర బృందం తనను సంప్రదించారని, ఆ సినిమాలో తన లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని తెలిపారు.



## కొండగట్టు అంజన్నకు అర్జున్ సర్జా ప్రత్యేక పూజలు

తెలంగాణలోని ప్రముఖ హనుమాన్ ఆలయంలో హీరో అర్జున్ సర్జా ప్రత్యేక పూజలు చేశారు. కొండగట్టు అంజన్న ఆలయాన్ని తన కూతురు ఐశ్వర్య అర్జున్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. తాను మొదటిసారి ఈ క్షేత్రానికి వచ్చానని అర్జున్ తెలిపారు. సీతాపయనం మూవీ రిలీజ్ తర్వాత కొండగట్టుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అర్జున్ సర్జా మాట్లాడుతూ.. 'ఆంజనేయస్వామి ఆలయానికి రావడం అంటే నాకు చాలా ఇష్టం. కొండగట్టు చాలా సార్లు విన్నా. అందుకే మొదటిసారి ఇక్కడికి వచ్చా. ఈ ఆలయానికి రావాలని చాలా రోజులుగా అనుకుంటున్నా. సీతాపయనం మూవీ రిలీజ్ సందర్భంగా కొండగట్టుకు రావడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ మంచి జరగాలి. సర్వేజనా సుఖినోభవంతు' అని అన్నారు. కాగా.. అర్జున్ సర్జా దర్శకత్వం వహించిన లేటేస్ట్ మూవీ సీతాపయనం. ఈ చిత్రంలో ఆయన కూతురు ఐశ్వర్య అర్జున్ హీరోయన్‌గా మెప్పించింది. ఈ మూవీ ఇటీవలే వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్లలో రిలీజైంది. ఈ చిత్రంలో అర్జున్ సర్జా కీలక పాత్రలో మెప్పించారు.

## చెక్‌బౌన్స్ కేసులో అమీషా పటేల్.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా క్లారిటీ



ఇప్పటికే చెక్‌బౌన్స్ కేసులో నటుడు రాజ్‌పాల్ యాదవ్ తిహార్ జైలులో ఉన్నాడు. అతడు బెయిల్ మీద జైలు నుంచి విడుదలయ్యేలోపే ఇప్పుడు మరో బాలీవుడ్ నటి వివాదంలో చిక్కుకుంది. ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్‌పై చెక్ బౌన్స్ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, ఈ అంశంపై ఇన్‌స్టాగ్రామ్ వేదికగా హీరోయిన్ క్లారిటీ ఇచ్చింది. 2017లో నవంబర్ 16న అమీషా పటేల్ మొరాదాబాద్‌లో ఒక పెళ్లి వేడుకలో డాన్స్ చేయాల్సింది. ఇందుకుగాను అడ్వాన్స్‌గా నిర్వాహకుడు పవన్ వర్మ ఆమెకు రూ.14.5 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. ఆమె కోసం హోటల్ రూం, ఫ్లైట్ టిక్కెట్స్ కూడా బుక్ చేశాడు. అయితే, ఆమె ఈవెంట్‌కు హాజరు కాలేదు. దీంతో నిర్వాహకుడు తనకు జరిగిన నష్టానికి తిరిగి డబ్బులు చెల్లించాల్సిందిగా అమీషాను కోరాడు. దీంతో మధ్యవర్తుల ద్వారా ఇరు పార్టీల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఆమె అతడికి ఆ డబ్బు చెల్లించేందుకు అంగీకరించింది. మొదట రూ.10 లక్షలు నగదు రూపంలో చెల్లించింది. మిగతా రూ.4.5 లక్షలకు చెక్ ఇచ్చింది. కానీ, ఆ చెక్ బౌన్స్ కావడంతో నిర్వాహకుడు వర్మ తిరిగి అమీషాపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ అంశంలో ఇప్పటివరకు ఆమె కోర్టుకు హాజరుకాకపోవడంతో అమీషా పటేల్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిపై అమీషా పటేల్.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఇది చాలా కాలం నాటి కేసు అని ఆమె పేర్కొన్నారు. పవన్ తనపై చేస్తున్న తప్పుడు ఆరోపణల్ని ఎదుర్కొనేందుకు తన న్యాయవాదుల బృందం ప్రయత్నిస్తోందని క్లారిటీ ఇచ్చారు. తను ఈ అంశంలో నిర్వాహకుడికి పూర్తి డబ్బు చెల్లించినట్లు పేర్కొన్నారు. అయితే, ఎవరి వాదనలో నిజం ఉందో మరికొంతకాలం తర్వాత తేలుతుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com